నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం
5 నవంబర్
2023
పేజీలు 12

గుంటూరు
పల్నాడు





# టీడీపీ వ్యూహంతో... వైసీపీలో అంతర్మధనం..!!

- చంద్రబాబు అరెస్టుతో వచ్చినసానుబూతి పవనాలు
- భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో
- అధికారమే ఆలంభనగా టిడిపి మేనిఫెస్టో
- రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం స్థాయిలో విస్తృత ప్రచారం
- జిల్లా వ్యాప్తంగా జన బాహుల్యంలో చర్చ జరిగే విధంగా చర్యలు
- జిల్లాలో దూకుడు పెంచిన టీడీపీ

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

50 రోజులుగా స్థబ్దుగా ఉన్న టిడిపి శ్రేణులు ఒక్కసారిగా జూలు విదిల్చాయి.ఒక చంద్రబాబు అరెస్టు విషయంలో సానుబూతి పవనాలు వచ్చిన నేపధ్యంలో క్షేత్ర స్థాయిలో మరింత పదును పెట్టారు. జిల్లాఓ నేతల దగ్గర నుంచి నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులు దూకుడు పెంచాయి. ఈ నేపధ్యంలో ప్రతి ఇంటికి భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ముందుకు సాగుతోన్న టిడిపి హామీల సిక్సర్ కొట్టింది..ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక నుంచి మరో ఎత్తు అంటూ వ్యూహాత్మకంగా ముందుకు దూకుకు వెళుతోంది.పల్నాడు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గాలను తమ ఖాతా వేసుకోవాలన్న భావనతో అడుగులు వేస్తుంది. ఈ విషయంలో ఇప్పటికే జిల్లా

మిగతా 3వ పేజీలో

### ప్రతి ఒక్కరి వైద్యానికి

# ప్రభుత్వ భరోసా

## ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజారోగ్యం బాగుంటేనే రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్న సద్భావనతోనే దేశ చరిత్రలో ఎవరూ ఎన్నడూ ఆలోచన చేయని విధంగా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి

మిగతా 3వ పేజీలో





3 లో

# పంచాయతీలపై పిడుగు

నిధులు ఉన్నాయని తెలిస్తే చాలు ఎలా లాక్కోవాలనే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. పంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహద పడాల్సిన ప్రభుత్వం అందుకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుంది. పంచాయతీలకు నిధులు విడుదల చేసి సమస్యలు లేకుండా చూడాల్సిన ప్రభుత్వం వాటి సాధారణ నిధులను కూడా లాగేసుకునేందుకు సిద్ధ మైంది. ఇప్పటికే గతంలో ఆర్థిక సంఘం నిధులు జమ చేసుకోవడంపై సర్పంచ్‌లు వివిధ రీతుల్లో నిరసన తెలుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కరెంట్ కట్ అస్త్రాన్ని విద్యుత్‌శాఖ ద్వారా ప్రయోగించి సాధా రణ నిధులను జమ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. తమ ఆందోళనలతో ప్రభుత్వం దిగివచ్చి నిధులు విడుదల చేస్తుందేమోననే ఆశల్లో ఉన్న సర్పంచ్ లకు ప్రభుత్వ తాజా ఆదేశాలతో లబోదిబోమంటున్నారు..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- భారీగా పంచాయతీల్లో బిల్లులు పెండింగ్
- అప్పుల పాలవుతున్న సర్పంచులు
- ఇవ్వాల్సిన నిధులేవి?
- ఉమ్మడి జిల్లాలో పంచాయతీ నిధులపై సర్కార్ కన్ను

### కర్నూలు ఎమ్మెల్యేని కలిసిన గుంటూరు

# వక్ఫ్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ సుభాని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కర్నూలుఎమ్మెల్యే, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మెంబర్ హఫీజ్ ఖాన్ ని సామాజిక బస్సు యాత్రలో వచ్చిన ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ని గుంటూరు జిల్లా పరిషత్ ఐబీలో మర్యాదపూర్వకంగా గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని కలిసి తనపై ఎమ్మెల్యే మద్దాలగిరి, అతని పిఏ మధు , కొంతమంది కిరాయి వ్యక్తులతో దాడి చేయించారని. నాపై దాడి చేయించిన ఎమ్మెల్యే మద్దాలి గిరి , అతని పీఏ మధు పై ఫిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్లో వారి పేర్లు నమోదు కాకుండా పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి వారి పేరు నమోదు కాకుండా రాజకీయ పలుకుడి ఉపయోగించారని. అదేవిధంగా నాపై దాడి చేసిన కిరాయి వ్యక్తులపై హ త్యాయత్నం కేసు నమోదు చేయకుండా ఎమ్మెల్యే మద్దాల గిరి తన పలుకుబడి ఉపయోగించి నిందితులపై

మిగతా 3వ పేజీలో

## ఉపాధి హామీ రికార్డుల తనిఖీ చేస్తున్న అధికారులు



రెంటచింతల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పేర్లు నమోదు చేసుకొని కూలీలందరికీ పని కల్పించాలని పల్నాడు జిల్లా పిడి జి జోసఫ్ కుమార్ తెలిపారు, శనివారం ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత సంవత్సరం 2.50 లక్షల రోజులు పనులు కల్పించాలని లక్ష్యాన్ని నిర్దేశిస్తే నూరు శాతం పని రోజులు కల్పించాము ఈ సంవత్సరం 2.58 లక్షల రోజులు పని లక్ష్యంతో ఇప్పటివరకు 2.24 లక్షల పని రోజులు పూర్తి చేశామన్నారు , ఉపాధి కూలీల బకాయి లేకుండా ఐదు కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గత సంవత్సరంలో 371 పనులకు 4,37,91,410 లు కూలీలకు చెల్లించారు గ్రామాలలో సామాజిక తనిఖీ బృందాలు చేసిన పనులు పరిశీలించగా 23,943 లు శ్వేతా సహాయకుల నుండి వసూలు చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, శౌ రెడ్డి, జయచంద్ర కుమార్, వెంకటేశ్వర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ దృష్టికి వినుకొండ - అద్దంకి వెళ్లే రోడ్డు సమస్య

**గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రమణ రావు**



వినుకొండ మేజర్‌న్యూస్: గాడ నిద్రలో ఉన్న ముఖ్యమంత్రి ని నిద్రలేపే విధంగా పవన్ కళ్యాణ్ ఆదేశించిన గుడ్ మార్నింగ్ సీఎం సార్ అనే కార్యక్రమంలో భాగంగా వినుకొండ నుండి అద్దంకి వెళ్లే రోడ్డు మార్గం శనివారం సందర్శించడం జరిగింది. వినుకొండ నుండి అద్దంకి వెళ్లే రోడ్డు మార్గం చాలా అధ్వానంగా దారుణంగా పెద్ద పెద్ద గుంతలతో ఉంది.గత ప్రభుత్వం నుండి ఈ రోడ్డును ఎవరు పట్టించుకోవడం లేదు. వినుకొండ నుండి అద్దంకి వెళ్లే ఈ రోడ్డు మార్గంలో పెద్ద కంచర్ల కాలనీ ,గోనుగుంట్ల వారి పాలెం, ఏనుగుపాలెం గ్రామాల్లో గుంతలు చాలా ఎక్కువగా ఉన్నాయి అని రోడ్డు మార్గంలో ప్రతిరోజు ఏదో ఒక ఆక్సిడెంట్ అవుతూ ఉంటుంది కానీ ఏ ప్రభుత్వం ఈ రోడ్డు సమస్యను పట్టించుకోవడం లేదు అని స్థానికులు చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరపున అడుగుతున్నాం కనీసం గుంతలు నన్న బాగు చేయించమని లేనిపక్షంలో లీగల్ గా పోరాడుతామని తెలియజేశారు .ఈ రోడ్డు సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పోరాటం చేస్తాం అని స్థానికులకు భరోసా కల్పించడం జరిగింది అని నక్క రమణారావు తెలియజేశారు.

## మల్లవరంలో మహిళా మృతదేహం



రెంటచింతల మేజర్ న్యూస్ : గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘు టన మల్లవరం గ్రామములో పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథ నం ప్రకారం.. కృష్ణా నది ఒడ్డున గుర్తుతెలియని మహిళ (60 ) మృత దేహాన్ని గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు చనిపోయి సుమా రు 10 రోజులై ఉండొచ్చని, మృతదేహం కుళ్లిన స్థితిని బట్టి పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు.

# కులగణన పై ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన వైసీపీ బీసీ నేతలు



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు పట్టణ వైయస్సార్సీపి బీసీ విభాగ సమావేశం జరిగింది.బీసీ సెల్ అధ్యక్షులు కందులూరు శివయ్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశము నకు విచ్చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందుర్తి గుర వాచారి మాట్లా డుతూ ఏళ్ల తరబడి కులగణనకై నిరీక్షిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి నిన్న క్యాబి నెట్లో తీర్మానం చేయడం జరిగిందని, 21వ తేదీ నుంచి కులగణన చేపడ తామ ని,తీర్మానించినందుకు ముఖ్యమ ంత్రికి, బీసీ మంత్రుల కు,అభినందనలు తెలపడం జరిగిం ది. అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే పేరు మీద పట్టణంలో బీసీ భవన్ నిర్మాణానికి స్థలము కేటాయించి నిర్మాణం కొరకు రూ.40 లక్షలు గ్రాంట్ కేటాయిస్తానని హామీ ఇచ్చినందుకు, బీసీల చిరకాల కోరిక అయినా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పట్టణ నడిబొట్టున ఆర్ అండ్ బి బంగ్లా ముందు ఏర్పాటు చేసుకునేందుకు సహాయ సహకారాలు అందించినందుకు నియో జకవర్గంలో బీసీ నాయకులకు నామినే టెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్య తనిస్తూ నాయకులుగా తయారు చేస్తున్న టువంటి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కి ధన్యవా దాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అతి రాస- మేర కార్పొరేషన్ డైరెక్టర్ యెను ముల వెంకటేశ్వర్లు,పోచిమళ్ల కొండలు,అడ్వ కేట్ కంభంపాటి కోటేశ్వర రావు,కొక్కెర శ్రీని వాసరావు,కో ఆప్షన్ సభ్యులు శెట్టిపల్లి పూర్ణ, నంద్యాల బాబు, కౌన్సిలర్లు ఉప్పు వెంకటేశ్వర్లు, తురక ముక్కంటి,పార్టీ కన్వీనర్ ఇల్లూరు వెంకయ్య,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నెమలి కంటి సైదులు, మనకగోటి బ్రహ్మం, బత్తుల ఆంజనేయ లు,ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు,ఇర్ల గురు స్వామి,దేవళ్ళ నాగరాజు,జంగా ఏసయ్య, ఓర్సు శ్రీనివా సరావు,ఉప్పు వీర్ల వెంక య్య, జిలబోయిన కృష్ణ,సురేపల్లి కోటేశ్వర రావు,కానాల అప్పారావు,శీలం నాగారత్నం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేతి వెంకటేశ్వర స్వామి వారి "మొక్కు" తీర్చుకున్న "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబునాయుడుని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా, కక్షపూరితంగా అరెస్టు చేసిన సందర్భ ంలో వారికి న్యాయస్థానంలో బెయిల్ రావాలని కోరుకు ంటూ రాజుపాలెం మండలం, దేవరంపాడు కొండపై వేంచేసి ఉన్న "శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవాల యంలో" మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ మొక్కుకున్నారు. చంద్రబాబుకి బెయిల్ వచ్చిన సందర్భంగా దేవరంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న "శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో" ప్రత్యేక పూజలు నిర్వహించి, 108 కొబ్బరి కాయలు కొట్టి, కన్నా లక్ష్మీనారాయణ తన మొక్కు బడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, నియోజకవర్గ పార్టీ నాయ కులు పూజల చిన వెంకట కోటయ్య, అంచుల నరసింహారావు, గుత్తా వెంకట్రావు, డాక్టర్ పవన్ కుమార్, అంకాళ్ల ప్రభుదాసు, వర్ల శ్రీను, రాఘవ యాదవ్, నర్రా బాబు రావు, గంగ వరపు రామలక్ష్మణరావు, వాసా వెంకటే శ్వర్లు, లేబాకుల బ్రహ్మం, సామేలు, కణ ధరపు శ్రీను, కార్య కర్తలు పాల్గొన్నారు.

## 11న జరుగు జిల్లా మహాసభ జయప్రదంచేయండి



వినుకొండ, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ కార్మికుల ఆధ్వర్యంలో నరసరావుపేట పల్నాడు జిల్లా ప్రథమ మహాసభల కరపత్రాలు విడుదల చేస్తూ విస్తృత ప్రచారం చేయడం జరిగిందనీ తెలిపిన ఏ ఐ టి యు సి ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: ఈ నెల 11 వ తారీఖున నరసరావుపేట లోని ఎన్ జీ ం హెూంలో పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ జరుగుతుందని , మహాసభకు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని , అలాగే మున్సిపల్ కార్మికులు ఎదుర్కొ న్నటువంటి సమస్యల పరిష్కారానికై మహాసభ వేదిక వుతుందని, మహాసభలో కార్మికులు ఎదుర్కొం టున్నటువంటి సమస్యల పైన పలు తీర్మానాలు చేసి వాటి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరుగుతుందని బూదాల శ్రీనివాసరావు తెలియజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పచ్చికొర్ల ఏసు, రాచపూడి ఏసు పాదం, సాయి, మంద ఇస్రాయేలు, వెలుగొండ శివ, బూదాల లక్ష్మయ్య, కొప్పరపు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## సింధూ హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రారంభించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైసిపి అభిమాని నవీన్ గోమాత కుమార్తె సింధు కళామందిర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూ హెర్బల్ బ్యూటీ పార్లర్, మరియు వన్ గ్రామ్ గోల్డ్ షాపును శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మర్రి వారికి అభినందనలు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని మర్రి రాజశేఖర్ గారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తొలుత మర్రికి ఘనస్వాగతం పలికారు. వారి వెంట కళ్యాణ్ ఎంకే, బషీర్, నరేంద్రవర్మ , హిదయతుల్లా, అత్తోట శ్యామ్, జమీర్ ,ఆరా సుభానీ, ,హమద్, మహబుల్లా, ఈశ్వర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ప్రత్తిపాటి విజయ్ , తదితరులున్నారు.

## 7న బస్సు యత్ర కార్యక్రమం



నూజెండ్ల మేజర్ న్యూస్: ఈనెల ఏడో తారీఖున నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బస్సు యాత్ర కార్యక్రమం కు సంబంధించి నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన వహించారు. అధికారులు ప్రజాప్రతిని ధులతో సమీక్ష నిర్వహించి ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బా యి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ నక్క నాగిరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాబ్రెడ్డి సొసైటీ చైర్మన్ పోట్లపల్లి పిచ్చిరెడ్డి పారా వెంకటేశ్వర్లు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు అధికారులకు వివరించి ఈ బస్సు యాత్ర కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నేటి నుండి జనసేన పార్టీ ప్రజా చైతన్య యాత్ర

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: గురజాల నియోజక వర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు ఆ పార్టీ నాయకులు శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వైసిపి ప్రభుత్వాన్ని ఓడించడమే యాత్ర యొక్క ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలపరిష్కరించేలా జనసేనపార్టీ కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోనీ ప్రజల అవసరాలకు అనుగుణంగా మ్యానిఫెస్టో రూపకల్పన చేస్తామన్నారు.

## ఓటర్ల జాబితా ముసాయిదాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : కమిషనర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఓటర్ల ముసాయిదా జాబితాపై స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో అందే ఫారాల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని బిఎల్ఓలను నగర కమిషనర్ (ఇంచార్జి) పివికె భాస్కర్ ఆదేశించారు. శనివారం నగరంలోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ని ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్(ఇంచార్జి) మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని 532 పోలింగ్ బూత్ ల్లో శని,ఆదివారాల్లో (ఈ నెల 4,5 తేదీలు) ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ జరుగుతాయన్నారు. క్యాంప్ ల్లో ప్రజల నుండి నూతన ఓటు కై దరఖాస్తులు, ఓటర్ కార్డ్ లో చిరునామా, పేరు, పుట్టిన తేది తదితర మార్పుల కై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు అదనపు కమిషనర్ (ఇంచార్జి) సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య,సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ మంత్రికి ఘన స్వాగతం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** శనివారం మధ్యాహ్నం గుంటూరు ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర బీసీ వెల్ఫేర్, సమాచార పౌర సంబంధాలు సినిమా టోగ్రఫీ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగో పాలకృష్ణకి సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు అబ్దుల్ రఫీక్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జే.శ్యామ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దుర్గాబాయి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

## ప్రతి ఒక్కరి వైద్యానికి ప్రభుత్వ భరోసా

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి వైయస్ జగన్ శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. అందులో భాగంగా గ్రామాల్లోనే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అనారోగ్య బాధితులకు స్పెషలిస్ట్ డాక్టర్లతో అధునాతన వైద్య సేవలు అందించడంతో పాటు మందులు కూడా ఉచితంగా ఇస్తూ ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించినట్లు చెప్పారు.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్లో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గారితో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా.. లేదా అని ఆరా తీశారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఆశయాలకు అనుగుణంగా ఇంటింటికీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని సూచించారు. ఆనంతరం ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజారోగ్యమే పరమావధిగా వైద్యాన్ని పేదలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్కు మాత్రమే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద ప్రజల ఆరోగ్యానికి సంపూర్ణ బధ్రత లభిస్తున్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా కూడా ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వైద్య సేవలను వినియోగించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, ఆరోగ్య సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోడపాటి కిషోర్, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ సుభాని, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎమ్మెల్యేని కలిసిన గుంటూరు వక్ఫ్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ సుభాని

(మొదటి పేజీ తరువాయి)

హత్యాయత్న సెక్షన్లు 307 నమోదు కాకుండా ఎమ్మెల్యే తన రాజకీయ పలుకుబడి ఉపయోగించారు.. కావున గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు మైనార్టీ మీటింగ్లో నాపై దాడికి ప్రోత్సహించిన ఎమ్మెల్యే మద్దాల గిరి, అతని పిఏ మధు పై , ఎఫ్. ఐ .ఆర్ లో నమోదు చేసే విధంగా, దాడికి పాల్పడింది నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.. అందుకు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ స్పందించి పార్టీ పెద్దలు చర్చించి సమస్యలు పరిశీలించుకోవాలని సూచించడంతోపాటు, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్ళేందుకు నా వంతుగా ప్రయత్నిస్తానన్నారు.

# పంచాయతీలపై.. పిడుగు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గ్రామ పంచాయతీల నిర్వాహణ నానాటికి సర్పంచ్లకు భారంగా మారిపోతున్నది. ఆర్థికసంఘ నిధులు రావడంలేదు. సాధారణ నిధులు సరిపోవడంలేదు. ఈ పరిస్థితుల్లో సొంతంగా ఏ చిన్న పని కూడా సర్పంచ్లు చేయించుకోలేక పోతున్నారు. పలు పంచాయతీల్లో వివిధ సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇదే సమస్య ఉంది. పంచాయతీలకు పైసా విదల్చకపోగా అభివృద్ధి పనులకు వినియోగించాల్సిన సాధారణ నిధులను సైతం దారి మళ్లించడానికి ప్రభుత్వం పూనుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాల కోసం గ్రామ పంచాయతీ నిధులను లాగేస్తోంది. ఇప్పటికే కేంద్రం విడుదల చేసిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.300 కోట్లు విద్యుత్ బకాయిల పేరుతో నేరుగా లాగేసుకుంది. ఏళ్ల తరబడి పంచాయతీలలో విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. సాధారణ నిధుల నుంచి మళ్లించి విద్యుత్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం పంచాయతీలకు మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఆర్థిక సంఘం నిధులను సొంతం ఉడ్చేసిన పాలకులు తాజాగా సాధారణ నిధులపై కన్నేశారు. ఈ సాధారణ నిధుల నుంచి విద్యుత్ బిల్లుల చెల్లింపులు జరపాలని ఒత్తిడి తేవడాన్ని సర్పంచ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో ఆర్థిక సంఘం నిధుల నుంచి ప్రభుత్వం ఆటోమెటిక్గా జమ చేసుకుంది. అయినప్పటికీ ఇంకా చాలా మైనర్, మేజర్ పంచాయతీల్లో ఆయా పంచాయతీరాజ్ స్థాయిని బట్టి మూడు లక్షలు మొదలుకుని పదిహేను లక్షల వరకు విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నట్లు సమాచారం. విద్యుత్ బకాయిల పేరుతో ట్రెజరీలోని సాధారణ నిధులను లాగేసు కోబోతున్నట్లు అధికారులు తెలిపారు.

**బిల్లులు భారీగా పెండింగ్..**

ప్రభుత్వం అధికారికంగా పంచాయతీలకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో నెలల తరబడి జాప్యం చేస్తోంది. దీంతో పంచాయతీల్లో ఏవైనా చిన్నపాటి పనులు చేయాలన్నా సర్పంచులు తీవ్ర ఇబ్బందులకు అందిన చోటల్లా అప్పులు తెచ్చి కొంతమంది సర్పంచ్లు ఇప్పటికే పంచాయతీల్లో పందుల కోసం పెట్టిన దాఖలాలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో ప్రజల అవసరాల కోసం ఖర్చు చేసిన వాటికి బిల్లులు విడుదల చేయడం లేదు. జమ చేసుకొన్న నిధులకు రశీదులు ఇవ్వలేదు. పంచాయతీల తీర్మానాలు, ఆమోదం లేకుండా ప్రభుత్వమే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని సర్పంచ్లు వాపోతున్నారు. గ్రామాల్లో కనీసం ఒక వీధి బల్బు కూడా పంచాయతీ సొంతంగా వేయలేని దుస్థితికి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సర్పంచ్లు వాపోతున్నారు.

**ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా..**

ప్రతి ఏటా గ్రామాలలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిర్ణీత మొత్తాన్ని కేటాయిస్తుంది. ఇందుకు సంబంధించి పంచాయతీలను బట్టి నిధులను విడుదల చేయాలి. అయితే ఇలాంటి వాటికి ప్రస్తుత ప్రభుత్వం ఎప్పుడో తిలోదకాలిచ్చింది. అంటే ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోగా పన్నుల రూపంలో పంచాయతీల ఖజానాకు జమయ్యే మొత్తాలపై ప్రభుత్వం గురిపెట్టింది. వాటినే ఇప్పుడు విద్యుత్ బిల్లులు చెల్లించే విధంగా ఒత్తిడి తెస్తోంది. పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఆయా గ్రామాల్లోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి. కానీ అవేవీ జరగకుండా ఇలా పక్కదారి పట్టించడంపై సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ నిధుల నుంచి చెల్లించడానికి ససేమిరా అనే పంచాయతీలపై విద్యుత్శాఖను ప్రయోగించి కరెంట్ కట్ అస్త్రాన్ని ప్రభుత్వం ప్రయోగించింది. వివిధ మార్గాలలో వారిపై ఒత్తిడి తెచ్చి బకాయిలను సాధారణ నిధుల నుంచి కట్టించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీనిలో భాగంగా వాయిదాల మొత్తంలో బకాయిలను చెల్లించడానికి కూడా సదరు విద్యుత్శాఖ పంచాయతీలకు వెసులుబాటు ఇవ్వడం గమనార్హం.

**ఉమ్మడి జిల్లా నిధులపై కన్ను...**

పంచాయతీల్లో పన్నుల వసూళ్ళు పూర్తయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని దాదాపు 1100 లకు పైగా ఉన్న పంచాయతీలకు సంబంధించి రూ.176. కోట్ల పన్నులకు ఇప్పటికి సుమారు రూ.148 కోట్లు వసూలైనట్లు అధికారుల లెక్కలను బట్టి తెలుస్తోంది. వీటితో పాటు రిజిస్ట్రేషన్ సర్చార్జి, తలసరి గ్రాంట్, ప్రొఫెషనల్ టాక్స్ రూ. కోట్లలో .ట్రెజరీ సీఎఫ్ఎంఎస్లో ఉన్నాయని చెబుతున్నారు. ఇవన్నీ సాధారణ నిధులే. ఈ నిధులు ఖర్చు చేయాలంటే పంచాయతీల ఆమోదం ఉండాలి. అయితే పంచాయతీల తీర్మానాలు, ఆమోదం లేకుండా విద్యుత్ బకాయిల పేరుతో లాగేసుకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్లో బటన్ నొక్కడానికి ఈ సాధారణ నిధులపై కన్నేసినట్లు సర్పంచ్లు ఆరోపిస్తున్నారు.

**ఆత్మహత్య.. ఆందోళనలు చేసినా..**

గ్రామంలో చేసిన పనులకు బిల్లులు రాక, చేసిన అప్పులు తీర్చలేక అనేకమంది సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో ఓ ఉదాహరణ చూడవచ్చు. ప్రకాశం జిల్లా జిల్లా దర్శి మండలం రామచంద్రపురం సర్పంచ్ బాదం ధనలక్ష్మి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. పంచాయతీల నిధులపై మొండిగా వ్యవహరించడంపై అనేకమంది సర్పంచ్లు ఆందోళనలు చేస్తున్నారు. నిధుల లేమితో తాగునీటి నిర్వాహణ, క్లాప్మిత్రల వేతనాలు, బ్లీచింగ్, శానిటేషన్ పనులు, పైపుల మరమ్మతులు, ఆపరేటర్, గుమస్తా వంటి వారికి వేతనాలు చెల్లించటం సాధ్యపడడంలేదు. ఒకప్పుడు సర్పంచ్లు అంటే గౌరవం అడిగినచోట అప్పు పుట్టేది. ఇప్పుడు సర్పంచ్లను చూస్తే అప్పు ఇచ్చేవారు కూడా దూరంగా వెళ్లిపోతున్నారు. దీంతో సర్పంచ్లు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో చెప్పులతో కొట్టుకొంటూ, గుండు చేయించుకుని వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. అయినా ప్రభుత్వ తీరులో కనీస మార్పు లేదు. దేశాభివృద్ధికి పట్టుకొమ్మల్లా ఉన్న పల్లె సీమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలే తప్ప సర్పంచ్లను ఇబ్బంది గురిచేయడం ఏమాత్రం మంచిది కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# టీడీపీ వ్యూహంతో.. వైసీపీలో అంతర్మధనం..!!

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నేతలతో చర్చించినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా,అధినేత వైసిపి హామీలకు అనుగునంగా మరింత పదును ఎట్టి మ్యానిఫెస్టోను అందరి దృష్టికి తీసుకెళ్ళడంలో టిడిపి శ్రేణులు సఫలమయ్యాయి. కాగా, సంపద సృష్టించడంలో ఇప్పటి వరకు దృష్టి సారించిన చంద్రబాబు అధికారమే ఆలంబనగా సంక్షేమ బాట పట్టినట్టు ప్రకటించిన మేనిఫెస్టో కారణంగా తెలుస్తోంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రూపొందించిన టిడిపి ఇందులో ప్రధానంగా 'మహాశక్తి పథకం కింద నాలుగు అంశాలను పొందు పరిచారు. ఇందులో ఆడబిడ్డనిధి దీనిలో 18 ఏళ్ళు నిండి ప్రతి మహిళకు నెలకు రూ.15మ్యానిఫెస్టో ఆద్యాంతం మహిళల సంక్షేమానికే ఎక్కువగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏడాదికి రూ.18 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.రెండవది బిడ్డ కు వందనం బిడ వున్న ప్రతి తల్లికి ఏటా రూ.15వేలు ఇవ్వాలని నిర్ణయించారు. దీపం పథకం ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు సిలండర్లు ,నాలుగవ హామీ జిల్లాలో ప్రయాణించే ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం అంటూ నాలుగ హామీలను గుప్పించారు. అయితే ఈ హామీలలో ఉన్న ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకున్న వైసిపి అందుకనుణంగా విమర్శల దాడి చేస్తుంది. మా హామీలను కాఫీ కొట్టి ఏదో ప్రజలను ఉద్ధరించాలని బూటకపు హామీలను ఇస్తుందని దుయ్యబడుతున్నప్పటికీ వాటిని పట్టించుకొకుండా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.. ఇక రెండవది ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ఇచ్చింది.కాగా, చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో ఐటి ఉద్యోగులు సైతం ఆందోళన సాగించారంటే చంద్రబాబుపై ఐటి వ్యవస్థ ఏ విధంగా సానుకూల దృక్పదం ఉందో అర్ధం చేసుకోవచ్చు. అదే విధంగా యువ నిధి పేరుతో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ బృతి ఇస్తామని హామీ ఇచ్చింది.మూడవ హామీని పరిశీలిస్తే అన్నదాతకు ఏటి రూ.20 వేలు ఇస్తామని ప్రకటించింది. చంద్రబాబు ప్రకటించిన విధంగా ప్రజలు మర్చిపోకుండా నేతలు లైవ్లోనే ఉంచడంలో సక్సెస్ అయ్యారు. అయితే ఇప్పటికే వైసిపి ఏటా రూ.13500 ఇస్తుంది. దీనికి అధనంగా మరో రూ.6500 పెంచి 20 వేలు ఇస్తుంది.ఐదవ హామీని పరిశీలిస్తే...బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం..ఇదే ఎవరికీ అర్ధం కాని అంశంగా చెప్పుకుంటున్నారు. ప్రత్యేక రక్షణ చట్టం అంటే ఎస్సీల మాదిరిగా బీసీలపై దాడులు చేస్తే ప్రత్యేక రక్షణ చట్టమా..అనే విషయంలో తర్జన భర్జన పడుతున్నారు. ఈ విషయంలో బీసీలలో కూడా స్పష్టత రాకపోవడంతో వారు కూడా అయోమయంలో ఉన్నారు. దీనిపై కూడా ఇక నుంచి స్పష్ట నివ్వాలని టిడిపి భావిస్తోంది. వైసిపి బీసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని విమర్శలు చేస్తుందని టిడిపి ఆరోపిస&ఒంది. బీసీల పేటెంటు హక్కు మాదేనిని చెబుతోన్న టిడిపి బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించింది టిడిపి అన్న విషయాన్ని బీసీలు మర్చి పోలేదన్నారు.

**టిడిపి హామీలపై జనబాహుల్యంలో విసృతంగా చర్చ :**

టిడిపి హామీలపై జిల్లా వ్యాప్తంగా జనబాహుల్యంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు తిరుగులేదని భావిస్తూ వచ్చిన వైసిపికి ఒక్క సారిగా దిమ్మతిరిగినట్లుగా టిడిపి భావిస్తోంది. అయితే ఈ హామీలన్నీ అధికారం చేజిక్కించుకోవడానికి చేయని హామీలను ఇస్తుందని వైసిపి కూడా అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారానికి పూనుకుంది.ఏది ఏమైనా టిడిపి మ్యానిఫెస్టోపై వైసిపిలో అంతర్మధనం ఉన్నట్లు తెలుస్తోంది. లేక పోతే టిడిపిపై ఇన్ని విమర్శలు ఎందుకు చేస్తుంది అన్న ప్రశ్న కూడా తలుత్తుతోంది.

**డాక్యుమెంట్లు పోయినవి**

తుళ్లూరు మండలం తుళ్లూరు గ్రామ కాపరస్తుడు పువ్వాడ శేషగిరిరావు గారి కుమారుడు సురేష్ కు సంబంధించిన ఏపీ సి ఆర్ డి ఏ డాక్యుమెంట్లు పోయినవి తుళ్లూరు గ్రామ సర్వేనెంబర్ 211,206,229,228, నెంబర్లు గల ఏపీ సి ఆర్ డి ఏ దాఖల టౌన్షిప్-09 బ్లాక్ నెంబర్ 2950 ప్లాట్ నెంబర్ 6 డి 113 నకు సరియగు 4800 గజాల నివాస ప్లాట్ కు సంబంధించి దస్తావేజు నంబర్ 454/2019 మరియు సర్వేనెంబర్ 313 లో టౌన్షిప్ 14 సెక్టార్ 126 కాలనీ 555 బ్లాక్ 3013 ప్లాట్ నెంబర్ 9 ఉప వర్గం ఒకటి రెండుకు సరియగు దస్తావేజు నంబర్ 455/2019 గల 1350 గజాల వాణిజ్య ప్లాట్ కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు మా ఇంటి వద్ద నుండి సెంటర్ నందు గల జిరాక్స్ షాపుకు వెళ్లే మార్గమధ్యంలో పోయినవి దొరికిన వారు ఈ కింది నెంబర్కు తెలియజేయగలరు

సెల్: 9542777677




# విద్య, ఉద్యోగ సమాచారం

**శ్రీహరికోటలో సైంటిస్టులు, ఇంజనీర్ పోస్టులు**

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్,(షార్) కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు- 10

పోస్టు: సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్‌సి'

విభాగాలు: పాలిమర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/రబ్బర్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్(హార్టికల్చర్/ఫారెస్ట్రీ)

అర్హత: సంబంధిత విభాగాలలో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.

దరఖాస్తు రుసుము: రూ.750. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు, మాజీ సైనికులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: నవంబరు 3,2023

ఫీజు చెల్లింపునకు చివరి తేదీ: నవంబరు 4,2023

వెబ్‌సైట్: https://apps.shar.gov.in

**'ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్'**

మహిళలను సాంకేతిక విద్యలో ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్' నోటిఫికేషన్ వెలువడింది. 'ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)' ఏటా దీనిని ఆఫర్ చేస్తోంది. ఈ స్కీమ్ ద్వారా డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో అర్హులైన అమ్మాయిలకు ఆర్థిక సహకారం అందిస్తారు.

డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో ఒక్కోదానికి 5,000 చొప్పున దేశవ్యాప్తంగా మొత్తం 10,000 స్కాలర్‌షిపులు అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా నిర్దేశిత కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి దరఖాస్తు చేసుకొన్న విద్యార్థినులందరికీ స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తారు.

* డిప్లొమా కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 318, తెలంగాణకు 206 స్కాలర్‌షిప్‌లు కేటాయించారు.
* డిగ్రీ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 566, తెలంగాణకు 424 స్కాలర్‌షిపులు ప్రత్యేకించారు.

**అర్హత వివరాలు**

డిప్లొమా కేటగిరీకి అప్లయ్ చేసుకోవాలంటే గుర్తింపు పొందిన పాఠశాల నుంచి పదోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ విద్యా సంవత్సరానికి టెక్నికల్ డిప్లొమా లెవెల్ కోర్సుల్లో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో చేరినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

డిగ్రీ కేటగిరీకి దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఏదేని టెక్నికల్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందినవారు కూడా అర్హులే.

పదోతరగతి/ఇంటర్ పూర్తిచేసిన రెండేళ్లలోపు ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థలో డిప్లొమా/డిగ్రీ ప్రవేశం పొంది ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇతర మెరిట్ స్కాలర్‌షిప్స్ పొందుతున్నవారు, పీఎం ఎస్ఎస్ఎస్ స్కీం కింద చదువుకుంటున్నవారు, నాన్ టెక్నికల్ కోర్సుల్లో చేరినవారు, డ్యూయెల్ డిగ్రీ/పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు, ఇతరత్రా స్టయిపెండ్/ఆదాయం పొందుతున్నవారు దరఖాస్తుకు అనర్హులు.

ఒక కుటుంబం నుంచి ఇద్దరు అమ్మాయిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. కుటుంబ వార్షికాదాయం రూ.8లక్షలకు మించకూడదు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

**స్కాలర్‌షిప్:** టెక్నికల్ డిప్లొమా రెగ్యులర్ కోర్సులో చేరినవారికి మూడేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు రెండేళ్లు, టెక్నికల్ డిగ్రీ రెగ్యులర్ కోర్సులో చేరినవారికి నాలుగేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు మూడేళ్లపాటు స్కాలర్‌షిప్ అందిస్తారు. కాలేజ్ ఫీజు, కంప్యూటర్ కొనుగోలు, సాఫ్ట్‌వేర్, స్టేషనరీ, బుక్స్, ఎక్విప్‌మెంట్ తదితరాల నిమిత్తం ఏడాదికి రూ.50,000లు ఇస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) విధానంలో నేరుగా అమ్మాయి బ్యాంక్ ఖాతాకు ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబరు 31

**దరఖాస్తుకు జతచేయాల్సిన పత్రాలు:**

పదోతరగతి/ ఇంటర్ సర్టిఫికెట్లు, మార్కుల పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, సంబంధిత కోర్సులో అడ్మిషన్ పొందిన లెటర్, ట్యూషన్ ఫీజు రిసీట్, ఆధార్



లింక్‌తో ఉన్న బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్సీ కోడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, అభ్యర్థి ఫొటో.

వెబ్‌సైట్: scholarships.gov.in

**ఎండీ, ఎంఎస్ కోర్సుల్లో 1700కు పైగా సీట్లు ఖాళీ**

పీజీ మెడికల్ సీట్ల భర్తీకి సంబంధించి అర్హత మార్కులను 'జీరో'కు తగ్గించినా దేశవ్యాప్తంగా ఎండీ, ఎంఎస్ కోర్సుల్లో 1700కుపైగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. రెండు రౌండ్ల కౌన్సెలింగ్ పూర్తయినప్పటికీ, వేలాది సీట్లు ఖాళీగా ఉండిపోవటంతో కేంద్రం కటాఫ్ మార్కుల్ని జీరోకు తగ్గించింది. 'కటాఫ్‌ను జీరో చేశాక మూడో రౌండ్ కౌన్సెలింగ్ చేపట్టారు. ఆల్ ఇండియా కోటా కింద 500 సీట్లు, రాష్ట్రాల కోటా కింద మరో 1200 సీట్లు అందు బాటులో ఉండగా, ఇందులో ఒక్క విద్యార్థి చేరడానికి ఆసక్తి చూపలేదు. ఇవన్నీ నాన్-క్లినికల్ బ్రాంచెస్ అవ్వటం వల్లే విద్యార్థులు ఆసక్తి చూపలేదని భావి స్తున్నారు'

**తెలంగాణ డీఎస్సీ కు 1,76,530 దరఖాస్తులు**

తెలంగాణ డీఎస్సీ కు మొత్తం 1,76,530 దరఖాస్తులొచ్చాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు అత్యధికంగా 60,190 అప్లికేషన్లు వచ్చాయి. సెప్టెంబర్ 6న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా, అదే నెల 20 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తుల గడువు ఈనెల 21తో ముగియగా, అభ్యర్థుల వినతుల మేరకు మరో వారం పాటు పొడిగించారు. 28 అక్టోబరు వరకు మొత్తంగా 1,79,297 మంది ఫీజు చెల్లించగా, 1.76లక్షల అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ



పరీక్షలను జనవరి చివరి వారం లేదా ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించే అవకాశాలున్నాయి.

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు.**

దేశ వ్యాప్తంగా ఉన్న పలు శాఖల్లో వేర్వేరు స్ట్రీమ్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నారు. హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఈ ఖాళీలు ఉన్నాయి. మొత్తం 192 ఖాళీలకు గాను ఆఫీసర్ (స్పెషలిస్ట్ కేటగిరీ) స్కేల్ I: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(15), రిస్క్ మేనేజర్(2), సెక్యూరిటీ ఆఫీసర్(15), లైబ్రేరియన్(1) చొప్పున పోస్టుల్ని భర్తీ చేస్తారు. స్కేల్-2లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(73), లా ఆఫీసర్(15), క్రెడిట్ ఆఫీసర్(50), ఫైనాన్షియల్ అనలిస్ట్(4), సీఏ -ఫైనాన్స్/అకౌంట్స్/జీఎస్టీ/ బ్యాలెన్స్ షీట్/ట్యాక్సేషన్ (3) స్కేల్ IIIలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (6), ఫైనాన్షియల్ అనలిస్ట్ (5), స్కేల్ IVరిస్క్‌మేనేజర్ (1)బీ స్కేల్ Vలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (1), రిస్క్ మేనేజర్ (1) చొప్పున ఉన్నాయి.

పైన తెలిపిన పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో పని అనుభవం ఉండాలి. పలు పోస్టులకు సంబంధించి ఇంజినీరింగ్/ డేటా అనలిటిక్స్‌లో డిగ్రీ/ఎంబీఏ/ ఎంబీఏ ఫైనాన్స్/ ఎంసీఏ/ ఎమ్మెస్సీ(ఐటీ) వంటి విద్యార్హత కలిగి ఉండాలి. పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కనిష్ఠ వయసు 30 ఏళ్లు కాగా, గరిష్ఠంగా 45 ఏళ్లుగా నిర్ణయించారు. స్కేల్ 1 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.36,000 నుంచి రూ. 63,840 వరకు చెల్లిస్తారు.

ఇక స్కేల్ II పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ. 48,170 నుంచి రూ. 69,810 వరకు చెల్లిస్తారు. ఇక స్కేల్ III ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ. 63,940 నుంచి రూ. 78,230 వరకు చెల్లిస్తారు. స్కేల్




IV పోస్టులకు ఎంపికైన రూ. 76,010 నుంచి రూ. 89, 890గా నిర్ణయించారు. ఇక స్కేల్ V పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.89,89 నుంచి రూ.1,00,350 వరకు చెల్లిస్తారు.

ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు, మహిళా అభ్యర్థులు దరఖాస్తు ఫీజుగా రూ. 175 చెల్లించాల్సి ఉంటుంది. ఇతరులు రూ. 850 చెల్లించాలి. అభ్యర్థులను ఆన్‌లైన్ రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. రాత పరీక్షను డిసెంబర్‌లో నిర్వహించనున్నారు.

**టీఎస్‌పీఎస్సీ తుది ఆన్సర్ కీ**

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి సంబంధించిన తుది ఆన్సర్ కీని టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈ ఏడాది మే 19వ తేదీన ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష నిర్వహించారు. ప్రాథమిక కీ ని అదే నెల 27న విడుదల చేశారు. తుదికీ, అభ్యర్థుల సమాధాన పత్రాలను అక్టోబర్ 21 నుంచి అధికారిక వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతారు.

**212 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీ**

వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 212 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలను గ్రూపు 2 కింద భర్తీ చేసేందుకు అనుమతిస్తూ అక్టోబర్ 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సాధారణ పరిపాలన శాఖ, వ్యవసాయ, పశు సంవర్థక, ఉన్నత విద్య, హోం, మున్సిపల్, ప్రణాళిక, ప్లానింగ్ వంటి శాఖల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిల్లో అత్యధికంగా ఏపీపీఎస్సీ కార్యాలయంలో 30 పోస్టులు, భూ పరిపాలన శాఖలో 31 పోస్టులు, పాఠశాల విద్యా శాఖకు చెందిన పరీక్షల విభాగంలో 20పోస్టులు చొప్పున ఉన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఏపీ పదోతరగతి పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్‌లోని 10వతరగతి విద్యార్థులు అక్టోబరు 28నుంచి నవంబర్ 10వరకు ఫీజు చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలను https://www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**తెలంగాణలో ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు తేదీలు**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల (మార్చి-2024) కు సంబంధించిన పరీక్ష ఫీజు షెడ్యూల్, ఇతర వివరాలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది.

**పరీక్ష ఫీజు వివరాలు :** ఫస్టియర్ జనరల్ కోర్స్ అభ్యర్థులు రూ.510/-, ఫస్టియర్ ఒకేషనల్ కోర్స్ (ప్రాక్టికల్స్‌తో) అభ్యర్థులు రూ.730/-, సెకండియర్ జనరల్ కోర్స్ ఆర్ట్స్ అభ్యర్థులు రూ.510/-, సెకండియర్ జనరల్ కోర్స్ సైన్స్ అభ్యర్థులు రూ.730/-, సెకండియర్ ఒకేషనల్ కోర్స్ అభ్యర్థులు రూ.730/- విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 14 తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు.

## ఆంధ్రప్రదేశ్‌లో 3,220 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడింది. వివిధ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర నాన్ టీచింగ్ పోస్టులు మొత్తం 3,220 ఖాళీలను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 418, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 801, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 2001 ఉన్నాయి.

ఈ పోస్టుల భర్తీకై ఉన్నత విద్యామండలికి చెందిన జాయింట్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఇప్పుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులన్నింటికీ కలిపి ఒకే అప్లికేషన్, ఒకటే ఫీజు ఉంటుంది.

**ఫీజు వివరాలు..**

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2500, ఎస్టీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు 2 వేలు, ఎన్ఆర్ఐలు 4,200 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు అన్ని కేటగిరీ అభ్యర్థులకు 3 వేలు, ఎన్ఆర్ఐలకు 12,600 రూపాయలు ఫీజు చెల్లించాలి.

**ముఖ్య తేదీలు..**

* ఆన్‌లైన్ అప్లికేషన్లకు చివరి తేదీ నవంబర్ 20
* దరఖాస్తుల హార్డ్‌కాపీలు సంబంధిత యూనివర్సిటీలలో సమర్పించుటకు చివరి తేదీ నవంబర్ 27
* అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌కు అర్హత పొందినవారి జాబితాను నవంబర్ 30న వెలువరించనున్నారు.
* అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్‌కు ఎంపికైన అభ్యర్థుల వివరాలు డిసెంబర్ 8న ప్రకటిస్తారు.
* అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్ తేదీలు తరువాత ప్రకటిస్తారు.
* కాంట్రాక్ట్ పద్ధతిలో ఇప్పటికే పనిచేస్తున్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. గరిష్ఠంగా 10 మార్కులు వెయిటేజ్ ఇస్తారు.

# రూ.900కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం

## ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల పట్టణాన్ని 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, స్వాతంత్రం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున పిడుగురాళ్ల పట్టణాని అభివృద్ధి చేస్తున్నది తామే అని, ఇది చరిత్ర అవుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పిడుగురాళ్ల అభివృద్ధిపై ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 75ఏళ్ల చరిత్ర లో పిడుగురాళ్ల పట్టణానికి 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని ఇది చారిత్రాత్మకమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూస్తే పట్టణానికి కృష్ణ జలాలను అందించిన ఘనత కూడా తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే పల్నాడు ప్రాంతానికి మణిహారం లాగా మెడికల్ కాలేజీ తీసుకువచ్చామని, నాడు - నేడు కార్యక్రమం ద్వారా కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరిచి మౌలిక వసతులు మెరుగుపరిచి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనాయక పెరిగిందన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలోని ప్రధాన రహదారి ఇస్తారన్న పనులను చేపట్టి రాష్ట్రస్థాయిలో అభివృద్ధి చెందిన పట్టణాలలోని రహదారి లాగా తీర్చిదిద్దుతా మని అన్నారు. అలాగే నేటి పరిస్థితులకు అనుగుణంగా సౌకర్యవంతమైన మున్సిపల్ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అయితే పూర్తి స్థాయిలో కార్యాలయ నిర్మాణానికి నిధులు అవసరమైనయాన్ని వాటిని బ్యాంకులోన్లు ద్వారా సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం కూడా తమ ప్రతిపాదన సబబుగానే ఉండటంతో అనుమతి ఇచ్చిందన్నారు. 900కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,



దానిలో కేవలం 6,7కోట్ల రూపాయలను రుణంగా తీసుకోవటం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాన్ని కూడా తీర్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత టిడిపి హయాంలో మున్సిపాలిటీ ఆదాయం 3,4 కోట్ల రూపాయలు ఉంటే ప్రస్తుతం అవి 7 కోట్ల రూపాయలకు చేరుకుందని అన్నారు. ఇంతటి చిన్న విషయానికి ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో వైసీపీ వచ్చిన నాలుగు సంవత్సరాలలో ప్రజలకు చూపించామన్నారు. అభివృద్ధి చేయటం చేతకాని ప్రతిపక్షాలు తమపై ఏదో విధంగా బురద చల్లాలనే ఉద్దేశంతో చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ఏ ప్రభుత్వం ఎంత చేసిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలకు తాము చేసిన అభివృద్ధి చూపించి ఎన్నికలకు వెళ్తామన్నారు.

# రోడ్డు మరమ్మత్తుల విషయంలో డెడ్లైన్ విధించిన చింతలపూడి



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్: పట్టణం నుండి జానపాడు గ్రామానికి వెళ్ళు ప్రధాన రహదారి గుంతల మయంగా అయిందని ఈ రోడ్డును ఈనెల 20లోపు మరమ్మతులు చేయాలని డెడ్లైన్ విధించిన చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చింతలపూడి శ్రీనివాసరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్స్ఫర్డ్ ప్రధాన ద్వారం వద్ద నుండి విగ్నేశ్వర అపార్ట్మెంట్ వరకు గల ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా గుంతల మయం అయిందన్నారు. ఈ రహదారి గుంతల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇక చిన్నపాటి వర్షం పడినా ఆ బాధలు వర్ణనాతీతం అన్నారు.వర్షం పడితే గుంతల నిండా నీరు చేరి రహదారి కనిపించక ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. వాహనదారులే కాకుండా పాదాచారులకు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కావున సంబంధించిన అధికారులు ఈనెల 20 తేదీ లోపు రహదారి మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు.రహదారి మరమత్తులు గడువులోపు మీరు పూర్తి చేయని యెడల, చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సొంత ఖర్చులతో మేము పూర్తి చేస్తామని తెలిపారు.

# పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్సీ జంగా



దాచేపల్లి, మేజర్‌న్యూస్: సాగునీరు లేక ఇక్కట్లు ఎదుర్కొంటున్న రైతుల పొలాలను ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మండలంలోని కేసనపల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పలాన పరిశీలించిన ఆయన సాగునీటి విషయంలో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. వర్షాల లేమి కారణంగా ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయలేకపోయింది. ఆరుతడి పంటలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం భావించినప్పటికీ రిజర్వాయర్లు నీరు తక్కువగా ఉండటంతో రైతులకు నీరు అందించలేకపోయారు. దీంతో వేసిన పంటలు వెల్లిపోతున్న తరుణంలో రైతులు కన్నీటి పర్యటమవుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఇవే పరిస్థితి నెలకొన్నప్పటికీ కరువుచాయలు కనిపిస్తున్నాయి. రైతుల ప్రజాప్రతినిధులకు విషయం తెలియజేసి నీలిచ్చే విధంగా ప్రభుత్వానికి నచ్చచెప్పాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

- -రాష్ట్రంలో తాండవిస్తున్న కరువు.
- -నోటి పారుదల శాఖ మంత్రి రాయడంతో నష్టపోయిన రైతులు
- -ప్రాజెక్టులు ముంచారు.. వ్యవసాయ శాఖను మూసివేశారు.
- -పత్తి, మిరపకు ఎకరాకు రూ.50 వేలు,
- -పొగాకు 30 వేలు పరిహారం చెల్లించాలి.
- -470 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

టిడిపి నేతలు డిమాండ్



వినుకొండ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సాగుతున్న రైతు వ్యతిరేక పాలనతో నేడు రాష్ట్రమంతా రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. తీవ్ర వర్షాభావం కరువుతో ఎండిపోయిన పంటలను వినుకొండ మండలం చీకటిగలపాలెం మేజర్ ఆయకట్టు పరిధిలో టిడిపి నేతలు పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం ఆడుతుంటే మంత్రు లు ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 470 మండలాల్లో కరువు వస్తే రైతు వ్యతిరేక జగన్ రెడ్డి ప్రభుత్వం 103 మండలాల్లో కరువుగా ప్రకటించి వాటిలో 23 మండలాల్లో కరువు తీవ్రత ఉన్నట్లు గుర్తించడం దారుణం అన్నారు. ఎన్.డి.అర్.ఆఫ్ నాంస్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి జీవో ఇస్తే కేంద్రం నుండి విపత్తు నిధులు రావడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయి కరువులో కొట్టుమిట్టాడుతుంటే రైతును ఆదుకోవడం ఇష్టం లేని జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతులను, కౌలు రైతులను అన్యాయం చేసిందన్నారు. ఆరుతడికి నీరు ఇస్తామని నోటిపారుదల మంత్రి చేసిన ప్రకటనతో నమ్మి రైతులు పంట సాగు చేసి తీవ్ర వర్షాభావం తో ఎకరాకు లక్ష నుండి లక్షన్నర వరకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి నష్టపైన మిరప, పత్తి రైతుకు ఎకరాకు 50 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 2018లో మేము వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలో కరువు వస్తే పంటలను బతికించుకునేందుకు 80% నీటి ట్రాన్స్పోర్ట్‌కు చెల్లించి మూడు నెలల పాటు పంటలను కాపాడడం జరిగిందన్నారు. అలాగే జగన్ రెడ్డి ప్రభుత్వం ఆరుతడికి నీటి ట్రాన్స్పోర్ట్ పై రాయితీ ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రం మూడో స్థానంలో ఉండడం జగన్ రెడ్డి అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఇప్పటికే తలసరి 2.45 లక్షలు అప్పుల పాలయ్యారని వివరించారు. టిడిపి హయాంలో ఇరిగేషన్‌కు 63వేల కోట్లు ఖర్చుపెట్టి రైతును ఆదుకోవడం జరిగిందన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపుతూ రైతులు ముంచేస్తున్నారని విమర్శించారు. నాడు తిత్లి తుఫాను కారణంగా విపత్తు వస్తే ఎండిఆర్ఎఫ్ ప్రకారం వరికి 20000 వాణిజ్య పంటలకు, మృతి చెందిన గేదెలకు 30వేలు చొప్పున పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. ఇసుక, మద్యం జగన్ రెడ్డి దోపిడీలో పావలా ఇస్తే రాష్ట్రంలో రైతులు బాగుంటారని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీశైలం- కృష్ణ జనాలను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి ముప్పడిగా వాడుకుంటుంటే అడిగే దమ్ము జగన్ రెడ్డికి లేదని దియబడ్డారు. నల్లబెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తీవ్ర కరువుతో రాష్ట్రంలోని రైతులు కష్టాల్లో ఉన్నారని, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి రైతులను నట్టేట ముంచారని అన్నారు. నాలుగున్నర ఏళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అతివృష్టి అనావృష్టి ఏర్పడిందని అన్నారు. మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ తీవ్ర కరువుతో వర్షాభావ పరిస్థి తుల్లో ఆరుతడికి నీరంతా పంటలు నష్టపోతుంటే ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీ ప్రకటించకపోవడం దుర్మార్గమన్నారు. వారబందీలో ఆరుతడికి నీరు అందిస్తామని మంత్రి అంబటి చేసిన ప్రకటనతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇది రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. సోషల్ మీడియా మంత్రి విడుదల రజిని, నోటిపారుదల మంత్రి అంబటి రాంబాబు సమస్యలు పట్టించుకోకుండా గాలిలో విహారం చేస్తున్నారని విమర్శించారు.

# ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని కలిసిన రూరల్ సిఐ అశోక్‌కుమార్



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని స్థానిక రూరల్ సిఐ బి.అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో బాగంగా ఒంగోలులో విధులు నిర్వహిస్తూ, చిలకలూరిపేట రూరల్ సీఐగా బి.అశోక్ కుమార్ బదిలీ అయ్యారు. గతంలో వీరు పల్నాడు జిల్లాలోని వినుకొండ పట్టణ మరియు రూరల్ సిఐ గా కూడా విధులు నిర్వహించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజల రక్షణ, భద్రత కొరకు కృషి చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పాటుపడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# వైసిపి ఐటి కార్యాలయంలో బూత్ కన్వీనర్ల సమావేశం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైఎస్సార్సీపీ ఐటీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ బూత్ కమిటీ కన్వీనర్ విడదల గోపీనాథ్ ఆధ్వర్యంలో 12వార్డుల బూత్ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మరో 6నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాల న్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి ఓటరు పేరు నమోదయ్యే విదంగా చూడాలన్నారు.

పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ఓటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా జరిగే విధంగా పర్యవేక్షించాలనీ గోపి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# సత్తెనపల్లిలో.. అనుమతుల్లేకుండా అక్రమ కట్టడాలు...!!





జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి "కొమ్మిశెట్టి" ఆరోపణ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వైసిపి నాయకుడికి సంబందించిన మౌర్య రెస్టారెంట్ వెనుక భాగంలో ఎటువంటి అనుమతుల్లేకుండా భవనాన్ని నిర్మిస్తున్నారు. గత కొద్ది రోజులుగా పట్టణంలో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మంత్రి అంబటి రాంబాబుకి సహచరుడుది కాబట్టి అక్రమ నిర్మాణమైనా చేస్తలుడిగి చూస్తున్నారని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇదే మున్సిపల్ అధికారులు ఏడాది క్రితం 6వ వార్డులో ఒక పేద వాడు 90 శాతం నిర్మించుకున్న ఇంటిని స్లాబ్‌తో సహా కూల్చివేశారు. సామాన్యులకి ఒక న్యాయం, అంబటి మనుషులకు, అధికారపార్టీ నాయకులకి ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. వృద్ధ దంపతులు నివాసం ఉండే ఇంటిని అడ్డగోలుగా కూల్చివేసిన అధికారులకు వాణిజ్య, వ్యాపార అవసరాలకు సంబందించిన అక్రమ కట్టడాలు అధికారుల కళ్ళకు కనిపించడం లేదా? అధికారపార్టీ నాయకులు లంచంగా ఇచ్చే నోట్ల కట్టలతో నోరు కట్టేసుకున్నారా? తక్షణమే సదరు అక్రమ నిర్మాణంతో పాటు పట్టణంలోని అన్ని అక్రమ కట్టడాలను, నిర్మాణాలను తొలగించాలని, లేని పక్షంలో భవిష్యత్తులో ప్రజావేదికను కూల్చివేసినట్లు కూల్చడమే గాక, ఆయా సమయాల్లో పనిచేసిన సంబందిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పట్టణ ప్రణాళికా అధికారిని తాను సంప్రదించగా... సదరు నిర్మాణానికి ఎటువంటి అనుమతుల్లేవని, అది అక్రమ కట్టడమేనని తెలిపారు. మరెందుకు ఉపేక్షిస్తున్నారని ప్రశ్నించగా నీళ్ళు నమిలారని పేర్కొన్నారు.

# మరణించిన వారి పేరు పూర్తిగా తొలగించాలి



**తక్కెలపాడు లోని బూతులు ఏర్పాటు చేయాలి**

**కమిషనర్, తాసిల్దార్ విజ్ఞప్తి చేసిన టిడిపి నేతలు**

దాచేపల్లి మేజర్‌న్యూస్: ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అవకతవకలు ఉన్నాయని, ఎన్నికల బూతులు మార్చాలని దాచేపల్లి టిడిపి నేతలు శనివారం మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. మండలంలోని తక్కెళ్ల పాడు గ్రామానికి చెందిన రెండు భూతులను చేస్తున్న పిల్లోని కస్తూర్బా పాఠశాలకు మార్చారన్నారు. మార్చిన బూతులను మళ్ళీ కక్కలపాడు గ్రామంలోనే ఉంచాలని వారు తాసిల్దార్ కరుణ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. సుమారు కిలోమీటర్ పరిధిలో ఉన్న బూతులకు వెళ్లి ఓట్లు వేయాలంటే వికలాంగుల వృద్ధులకు ఇబ్బంది అవుతుందని టిడిపి నేతలు ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా దాచేపల్లిలో మృతి చెందిన వారి సంఖ్య సుమారు 1700మంది ఉంటే 800మందిని మాత్రమే తొలగించారని, 900పేర్లు తొలగించలేదని మున్సిపల్ కమిషనర్ ఆంజనేయులు దృష్టికి తీసుకువచ్చారు. ఇది ప్రాసెస్‌లో ఉందని ఓటర్ల లిస్టులో నుంచి అవి తొలగింపబడతాయని కమిషనర్ తెలియజేశారు. అదేవిధంగా ఒక వార్డులోని పేర్లు ఇంకొక వార్డ్ లో ఉన్నాయని, ఏ వార్డులో ఉన్నవారు పేర్లు అవార్డులోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ను కమిషనర్‌కు సూచించారు.

తాసిల్దార్ కమిషనర్‌ను కలిసిన వారిలో టిడిపి జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర టిడిపి బీసీ సంఘం ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య, మండల కన్వీనర్ చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ అహమ్మద్, నాయకులు నర్ర పుల్లయ్య, తంగెళ్ల శ్రీనివాసరావు, రుద్రాల అచ్చారావ్, చింతపల్లి అసన్ అహమ్మద్ తదితరులు ఉన్నారు.

# పాలకులు మారుతున్నా కాలనీలో సమస్యలు యథాతథం




పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ : ఏళ్ల తరబడి నివసిస్తున్న సుందరయ్య కాలనీ వాసులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని,కోరుతూ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ కే ఎస్ చక్రవర్తి కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు హాజరై మాట్లాడుతూ పట్ట నీకరణ నేపథ్యంలో పేద ప్రజలు, కార్మికులకు అద్దెకు ఇళ్లు దొరకక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సిపిఎం పార్టీ 2007లో పేదలతోటి సుందరయ్య కాలనీ ఏర్పాటు చేసిందని,నేటికీ16 సంవత్సరాలు అవుతున్నప్పటికీ పాలకులు మారినా సుందరయ్య కాలనీకి ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,కనీసం ఇంటి పట్టా కూడా మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పట్టాలు తన అనుయాయులకు పట్టాలిచ్చి,నివాసం ఉంటున్న పేదలకు అన్యాయం చేసిందని, కావున ప్రభుత్వం పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీలో కొంతమంది దళారులు తయారై పేదల ఇళ్ల స్థలాన్ని లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని,సీసీ రోడ్లు,వీధిలైట్లు,సైడ్ కాలవలు,మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకి సిపిఎం బృందం వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు,బత్తుల వెంకటేశ్వర్లు, కాలనీవాసులు రామారావు, కిషోర్, దేవేంద్ర, ప్రభుదాస్, నాగేశ్వరరావు, నాగేంద్ర, అక్కమ్మ,కుమారి,సత్యనారాయణ,హరిబాబు పాల్గొన్నారు.

## అందరి ఆరోగ్య క్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మునిసిపల్ కమిషనర్ 'షమ్మి'**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అందరి ఆరోగ్య క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సత్తెనపల్లి మునిసిపల్ కమిషనర్ కొలిమి షమ్మి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల ఆరోగ్యం కోరకు ఆరోగ్యసురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి చేసిన ఘనత శాసనసభ్యులు, జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు దేనని 20 వార్డ్ కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మి, 19 వార్డ్ కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావులు చెప్పారు. ఈ కార్యక్రమంలో 19, 20 వార్డ్ ప్రజలు పాల్గొని, తమ ఆరోగ్య సమస్యలు టెస్ట్‌ల ద్వారా తెలుసుకొని డాక్టర్ల చూపించుకుని మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ కన్వీనర్ సహారా మౌలాలి, కో-ఆప్షన్ సభ్యులు తుమ్మల వెంకటేశ్వరరావు, తోట సదా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు యాసారపు బాబు, స్కూల్ విద్య కమిటి ఛైర్మన్ జడ కలేభు, వైద్యులు, వైద్య సిబ్బంది, అంగన్వాడిలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి దేవస్థాన అభివృద్ధికి కృషి



వినుకొండ మేజర్ న్యూస్: పట్టణ అభివృద్ధి సేవా సంఘం ప్రతిష్టాత్మకంగా కొండపైన శ్రీగంగా పార్వతి సమేత రామ లింగేశ్వరస్వామి దేవస్థానం పునర్నిర్మాణమునకు పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు శ్రీశైల మల్లికార్జున ఆయిల్ అండ్ జనరల్ మర్చంట్స్ ప్రముఖ వ్యాపారస్తులు అచ్యుత కోటేశ్వర రావు కుటుంబసభ్యులు జరుగుతున్న పనుల నిమిత్తం 1లక్ష 116, బాలాజీ డాల్ ఇండస్ట్రీస్ పెండ్యాల వెంకటమోహన్ రావు ఒకలక్ష 116లను వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం గౌరవాధ్యక్షులు పెండాల పుల్లా రావుకి అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పులిపాటి రామారావు సెక్రటరీ జాజుల మాల్యాద్రి ట్రెజరర్‌రెడ్డి, నగేష్‌బాబు చందోలు మల్లికార్జునరావు గంధం బాలిరెడ్డి అచ్యుత కృష్ణ కొత్తమాస శివ మొలక రామ తులసి రెడ్డి గజవల్లి నాగ పవన్ దండు చెన్నయ్య కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా షేక్ మహమ్మద్‌భాషకు పురస్కారం



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రతి సంవత్సరం బహుకరించే ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను ఈ సంవత్సరం కూడా నిర్ణయించారు. దీనిలో భాగంగా గుంటూరు, బాపట్ల, ప్రకాశం, అలాగే పల్నాడు నాలుగు జిల్లాలలో ప్రతిభ చాటిన ప్రోగ్రామ్ ఆఫీసర్లను నిర్ణయించారు. పల్నాడు జిల్లా నుండి విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన షేక్. మొహమ్మద్ భాషను ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అలాగే అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని అవార్డు పొందిన భాషకు అభినందనలు తెలియపరచాలి.

## ఓటర్ల జాబితాలో పేర్లు సరి చూసుకోవాలి

**పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ ఈఆర్ఓ హరిహరనాథ్**



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్..** పొన్నూరు అసెంబ్లీ నియోజవర్గ పరిధిలోని ఓటర్లు జాబితాలోని పేర్లను సరి చూసుకోవాలని పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ ఈ ఆర్ ఓ వై హరిహరనాథ్ కోరారు. పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు మేరకు శనివారం పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలింగ్ కేంద్రాలను నిర్వహణ, బి ఎల్ ఓల పనితీరు గురించి ఆయన పరిశీలించారు. మండలంలోని సీతారామపురం, మునిపల్లె, పచ్చలతాటిపర్రు, వెల్లలూరు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ హరిహర నాథ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన హెూటల్లో జాబితాను పరిశీలించి పేర్లను సరి చేసుకోవాలని కోరారు. నిరక్షరాస్యులు, కొత్తగా ఓటర్లు నమోదు చేసుకోవాల్సిన వారు పోలింగ్ కేంద్రాల వద్ద గల బిఎల్ఓలను సంప్రదించి ఓటర్ల పేర్లు పరిశీలించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు తహసిల్దార్, ఏ ఈ ఆర్ ఓ ఎస్ కేదారినాథ్ శ్రీకాంత్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, బి ఎల్ ఓ లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ 2 ఫ్లాట్స్ విషంలో మోసాలను ఖండించాలి.



- **కోట్ల రూపాయలు కొట్టేసి వెళ్లిపోయిన ఎంప్లాయ్ పై ijm అధికారులు చర్యలు తీసుకోవాలి.**
- **చాలా మంది మోసం చేసిన ijm బాధితులకు న్యాయం చేయాలని**
- **9 రోజులు గా ఒంటరి పోరాటం చేస్తున్న షేక్ అనర్కలి**

షేక్ అనార్కలి అనే బాధితురాలు 25/జనవరి 2023 లో ఫేస్ టూ లో ఒక కొనుగోలు చేసి అగ్రిమెంట్ రాసుకున్నారు ఆ ఫ్లాట్ అగ్రిమెంట్ విషయంలో అప్పటి ijm సేల్స్ మేనేజర్ కి సుమారు రిషి అనే వ్యక్తికి 83 లక్షలు ఇచ్చారని చెప్పారు. కానీ ijm అధికారులు రిషి ని ఉద్యోగ బాధ్యతల నుంచి తీసివేసేశారు . అగ్రిమెంట్ చేసిన ప్లాట్లను మళ్ళీ ఇతరులకు ఎల అమ్మేసారు అని బాధితులు గత 9 రోజులనుండి ijm గేట్ వద్ద నిరసనలు తెలియ చేస్తున్నారు. మౌనంగా మేము గేట్ వద్ద ధర్మం కోసం మా ఫ్లాట్ కోసం పోరాటం చేస్తుంటే ఇప్పుడు ఉన్న సేల్స్ మేనేజర్ మనో రమంజన్ మహిళలు పై అనుచిత వ్యాకలు చేస్తున్నారని దీని పై న్యాయ పోరాటం చేస్తామని అనార్కవలి అన్నారు. ప్రపంచంలో నే పెద్ద సమస్త అయినా ijm ఈ అధికారులు ఇలాంటి ఎంప్లాయ్ నీ తీసుకొని ijm పరువు తీస్తున్నారని మండి పడ్డారు. పోలీస్ లకు పిర్యాదు చెద్దమం అంటే పోలీస్ అధికారులు కంప్లైంట్ తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడునా ijm అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, స్వప్న, టి సాంబయ్య, ప్రపుల్య, ijm ఓనర్స్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ

**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రచార బేరి ప్రచార కార్యక్రమం శనివారం పెదకాకాని అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ ఏరియా లో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నవంబర్ 15 వరకు మండలంలో ప్రచార బేరి ప్రచార కార్యక్రమం కరపత్రాలు పంపిణీ గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని యూనిఫామ్ గుర్తింపు కార్డులు సబ్బులు నూనె మాస్కులు ఇవ్వాలని గ్రీన్ అంబాసిడర్ల పేరుతో 6000 రూపాయలు ఇస్తే ఎలా సరిపోతాయని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం ఇవ్వాలని అన్నారు.ఏపీకి ప్రత్యేక హెూదా విభజన హామీలు విశాఖ ఉక్కు అమరావతిలోనే రాజధాని కర్నూలు హైకోర్టు విజయవాడ విశాఖ బెంచీలు అందరికీ నాణ్యమైన ఉచిత విద్య వైద్యం మంచినీరు భూమిలేని వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు రెండు ఎకరాల భూమి ప్రతి ఒక్కరికి పక్కా గృహం ఇంటి పట్టా గతంలో స్వీకరించిన ఖాళీ భూములలో పరిశ్రమలు లేదంటే రైతులకు తిరిగి ఇవ్వడం అసలు పట్టాదారులకు అసైన్డ్ భూములపై హక్కు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు నివాస ప్రాంతాలలోనే ఇండ్లకు పట్టాలు కొత్త కాలనీలకు ఆధునిక సౌకర్యాలు నిరుద్యోగ భృతి రాష్ట్రంలో ఐటి సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనం 26,000 సంక్షేమ చట్టం కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ రేషన్ ప్రభుత్వ ఉద్యోగాలు మహిళ రక్షణ మద్యపాన నిషేధం పోలవరం నిర్వాసితులకు పునరావసం అందరికీ సంక్షేమం రైతులకు గిట్టుబాటు ధర ప్రతి ఎకరాకు సాగునీరు కవులు




రైతులకు గుర్తింపు కార్డులు సామాజిక న్యాయం ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు మహిళలకు వికలాంగులకు ఉచిత ప్రయాణం స్థానిక సంస్థలకు నిధులు ప్రభుత్వ రంగాన్ని బలోపితం చేయడం ప్రైవేటీకరణ ఉప సవరణ వివిధ సమస్యలపై నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతారని శివాజీ అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ ఎస్ నీలాంబరం గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ఎంలో ఘనంగా నాట్యస్వర పోటీలు

**క్లాసికల్ డ్యాన్స్ లో విఐటీ ఏపీ ఫస్ట్.**

**మంగళగిరి మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్ర, శనివారాల్లో నాట్యస్వర పేరిట ఇంటర్ యూనివర్సిటీ సంగీత, నృత్య పోటీలు ఘనంగా జరిగాయి. ఎస్ఆర్ఎం, విఐటీ, పీబీ సిద్దార్థ, వీవీఐటీ తదితర యూనివర్సిటీలకు చెందిన 80 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. క్లాసికల్. వెస్ట్రన్ విభాగాల్లో మ్యూజిక్, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. డాక్టర్ కేఏ సునీత, విశ్వనాథ్, సయంతన్ థాకూర్, వెంకటరత్నంలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీలు ఆధ్యంతం ఆసక్తికరంగా సాగాయి. శనివారం సాయంత్రం విజేతల వివరాలను ఎస్ఆర్ఎం వెల్లడించింది..

**విజేతల వివరాలు...** శాస్త్రీయ సంగీతం (సోలో) పోటీల్లో సిద్దార్థ కాలేజీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెందిన శివానంద్ యశస్వి, అశ్వర్థ లక్ష్మిలు మొదటి రెండు బహుమతులను దక్కించుకున్నారు. నృత్య పోటీల్లో వీఐటీ యూనివర్సిటీకి చెందిన శ్రేయాకుమార్. పి. అతినాలు బహుమతులు దక్కించుకున్నారు. శాస్త్రీయ నృత్య పోటీల్లో విఐటీ–ఏపీకి చెందిన లాస్య టీమ్



కు మొదటి బహుమతి లభించింది. ఎస్ఆర్ఎంకు చెందిన ఎన్ క్రూ టీమ్ రెండో బహుమతిని కైవసం చేసుకుంది. అదేవిధంగా వెస్ట్రన్ గ్రూప్ డ్యాన్స్ పోటీల్లో బీట్ బ్లాస్టర్స్, ఎన్ క్రూ టీములు మొదటి రెండు స్థానాలను దక్కించుకున్నాయి. విజేతలకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రేమకుమార్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్లు బహుమతులు అందజేశారు.

## తాడికొండ నియోజకవర్గ నాయకులతో కత్తెర సమీక్ష...



**తాడికొండ మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న నే పద్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ సూచించారు తాడికొండ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో ఆయన శనివారం నాలుగు మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు పార్టీ అధ్యక్షులు జె సి ఎస్ కన్వీనర్లు ఎన్నికల మండల కోఆర్డినేటర్లు కంట్రోల్ రూమ్ పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు ఓటర్ల నమోదు విషయం గృహసారుదుల ఇన్సూరెన్స్ తదితర విషయాలను పూర్తి చేయాలని కోరారు అదేవిధంగా మండల కమిటీలు గ్రామ పార్టీ అధ్యక్షులు నియామకాలు చేయాలని సూచించారు పల్లెనిద్ర గడపగడపకు ఇచ్చిన హామీలు నెరవేర్చవలసిన పనులు అదేవిధంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు విడుదలైన నిధులు వివరాలు తెలుసుకోవాలన్నారు డిసెంబర్ నాటికి గడపగడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు త్వరలో జరగనున్న బస్సు యాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు అందరూ కష్టపడి పనిచేస్తేనే విజయం సాధ్యమవుతుందని చెప్పారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కష్టపడాలని కోరారు ఎన్నికలకు కొద్ది సమయం ఉన్నందున అందరు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు

## కొలకలూరు పంచాయతీ కార్యదర్శిగా కల్పన

**పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తా:పంచాయతీ కార్యదర్శి కల్పన**



**తెనాలిరూరల్,మేజర్ న్యూస్:** పంచాయతీలో పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరించే దిశగా ప్రణాళిక ఏర్పాటు చేస్తానని పంచాయతీ కార్య దర్శి సూరపనేని కల్పన పేర్కొన్నారు.రూరల్ మండ లం కొలకలూరు గ్రామ నూతన పంచాయతీ కార్యదర్శి(ఎస్ఏసి)గా శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గత రెండేళ్ల నుంచి ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అందుకు ప్రజలు, పంచాయతీ సభ్యులు సహకరించాలని కోరారు.గ్రామంలో అనేక సమస్యలున్నాయని ముఖ్యంగా శానిటేషన్,డ్రైనేజ్ లాంటి సమస్యలున్నాయన్నారు.బాధ్యతలు తీసుకున్న అనంతరం శానిటేషన్,పంచాయతీ సిబ్బందితో సమావేశమై బాధ్యతగా పని చేసి ప్రజలకు దగ్గరవ్వాలన్నారు.నూతన బాధ్యతలు తీసుకున్న పంచాయతీ కార్యదర్శి కల్పనను పంచాయతీ వార్డు సభ్యులు,సిబ్బంది కలసి అభినందించారు.

## విద్యార్థులకు రుచికర నాణ్యమైన భోజనం అందించాలి

**మండల తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్**



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్...**పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పొన్నూరు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మధ్యాహ్నం తనిఖీ చేశారు. మధ్యాహ్నం పరిశీలించి భోజనం రుచి చూశారు. ప్రభుత్వం అందిస్తున్న రోజువారి మెనూ వివరాలను మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని ఆయన సూచించారు. గత మూడు నెలల నుంచి తమకు భోజనం బిల్లులు అందలేదని మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకులు తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణతోపాటు ఏపీఎం గోపి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

## పాలకమండలి సమావేశము లో ఛైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ధర్మకర్తలమండలి సమావేశము శనివారము ఉదయం ధర్మకర్తలమండలి ఛైర్మన్ శ్రీ అమ్మిశెట్టి శివశంకరరావు అధ్యక్షతన జరిగినది. దేవస్థానము నందు కార్తీక మాసము 2023 సంబంధించి భక్తులకు కల్పించవలసిన సౌకర్యములపై ప్రముఖముగా చర్చించి తీర్మానములు చేశారు. ధర్మకర్తలమండలి ఛైర్మన్ శ్రీ అమ్మిశెట్టి శివశంకరరావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసము సందర్భముగా భక్తులకు ఆలయంలో క్యూల్కెనులు, చలువ పందిళ్ళభక్తులకు క్యూ ల్కెనులలో పాలు, మజ్జిగ, మంచినీరు అందించడం ఆలయ ప్రాంగణములో ప్రత్యేక శానిటేషన్ నిమిత్తం అదనముగా సిబ్బందిని ఏర్పాటు చేయడం ఆలయ ప్రాంగణమంతాశు భ్రముగా ఉండునట్లుగా చర్యలు తీసుకొనుట .కార్తీక మాసము నందు ఆలయ ప్రాంగణమున ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ కార్తీక మాసములో భక్తుల సౌకర్యార్థము, ఆది, సోమ తదితర పర్వదినముల నందు పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ, పంచాయితీశాఖ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల సేవలు వినియోగించుకొనుటకార్తీకమాసము నందు ఆలయమునకు విచ్చేయు భక్తులందరికి నిత్య అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయుటకు అన్నప్రసాదమునకు విచ్చేయు ప్రతి భక్తునికి అన్న ప్రసాద వితరణ స్వీకరించు విధముగా ఏర్పాట్లు ఆలయమునకు విచ్చేయు భక్తులకు పర్వదినముల నందు అదనముగా ఉచిత ప్రసాద వితరణ శ్రీ స్వామి వారి నిత్య కైంకర్యములకు సమర్పించు పడితరము అదనముగా పెంచుటకు .అక్టోబరు 2023 మాసమునకు జమాఖర్చుల అమోదము తెలుపుచూ తీర్మానము లు చేశారు సమావేశము నందు దేవస్థాన సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి ధర్మకర్తలమండలి ఛైర్మన్ శ్రీ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు, కొమ్మూరి శివరత్నాలు, తోట రవీంద్ర, కారంకి శివనాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమ్మళ్ళ వెంకటరావు, చీడిపూడి అరుణ, పాలడుగు వేంకటేశ్వరరావు, మందాళ జ్యోతి, పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు, ఎక్స్ ఆఫిషియో సభ్యులు పాల్గొన్నారు

# నాణ్యత విలువలు లేని కొత్తగా వేసిన బాపూజి రోడ్డు





- బాగున్న రోడ్డుని కాదని, కొత్తగ వేసిన రోడ్డు ఒక్క నెలకే గుంతల మయం..!
- అధిక సంఖ్యలో విద్యాసంస్థలు, దేవాలయాలు ఉన్న కానీ కనీసం ఒక్క స్పీడ్ బ్రేకర్ కూడా నిర్మించలేదు
- అతి వేగంతో నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్న ప్రజలు, విద్యార్థులు

**గుంటూరు, మేజర్ న్యూస్:** సంగడిగుంటలోని కొత్తగా వేసిన బాపుజి రోడ్ నిర్మాణంలో కనీస శాతం కూడా నాణ్యత విలువలు పాటించని అధికారుల, నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్న నాయకులు. ఫలితం రోడ్ వేసి ఒక నెల కూడా పూర్తి అవ్వకుండానే రోడ్ అంత గుంతల మయం, నిర్మాణానికి నిధులు కోట్లలో కేటాయించిన, లక్షలు కూడా ఖర్చు చేయ్యని వైనం. దాని ఫలితమే ఒక నెల గడవక ముందే రోడ్ అంత గుంతల మయం, ఎక్కువ సంఖ్యలో దేవాలయాలు, స్కూల్స్, కాలేజీలు వాణిజ్య సంస్థలు ఉండటం వల్లన నిత్యం రద్దీగా ఉండే రహదారి. స్కూల్ పిల్లలు, కాలేజ్ విద్యార్థులుతో రద్దీగా ఉండే ప్రదేశంలో కనీసం స్పీడ్ బ్రేకర్స్ లాంటి భద్రత విలువలు పాటించనీ వైనం. ఫలితంగా అతి వేగంతో ఆకతాయిలు బైకులుపై రోడ్ల మీద చక్కర్లు కొడతు ప్రమాధాలకి కారకలు అవుతున్నారు. పిల్లలని స్కూల్స్ కి పంపాలి అంటే తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. స్థానిక ప్రజలు అనేక సార్లు వార్డు కార్పొరేటర్ కు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకోని వైనం. అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకొని రోడ్డును బాగు చేయవలసిందిగా ప్రజలు కోరుచున్నారు. స్పీడ్ బ్రేకర్లు నిర్మించి ప్రమాద రహితంగా రోడ్డును చక్కదిద్దవలసిందిగా ప్రజలు వేడుకుంటున్నారు

# మృతుని కుటుంబానికి ఆలపాటి రూ.50 వేలు ఆర్థికసాయం

**తెనాలిరూరల్,మేజర్ న్యూస్:** ఇటీవల మృతి చెందిన రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన పంట ఇశ్రాయేలు(70) కుటుంబాన్ని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం పరామర్శించి రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో నీరు అందక ఎండిపోతున్న పంటను చూసి ఇశ్రాయేలు మనస్తాపానికి గురై ప్రాణాలు విడవడం బాధాకరమని సకాలంలో నీరు అందిఉంటే రైతు మరణించే వాడు కాదన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకుని రైతులకు అండగా నిలవాలన్నారు.ఆయన వెంట తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లిబోయిన నాగేశ్వరరావు,తెదేపా నాయకులు ఉన్నారు.

**మృతదేహాన్ని పరామర్శించిన ఆలపాటి...**

పట్టణంలోని 27వ వార్డుకి చెందిన తెదేపా కార్యకర్త మలపాటి విజయ్ సతీమణి రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందగా శనివారం హెల్త్ ఆసుపత్రి వద్ద మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సందర్శించి తన సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట తెదేపా నాయకులు నలుకుర్తి రమేష్,తెదేపా నాయకులు ఉన్నారు.



# లబ్ధిదారులు జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలు సకాలంలో చేసుకోవాలి

## తెనాలి హౌసింగ్ ఈ ఈ భాస్కర్



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్..** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు జగనన్న లేఔట్లలో మంజూరు చేసిన నివేశిన స్థలాల లబ్ధిదారులు సకాలంలో గృహ నిర్మాణాలు చేసుకోవాలని తెనాలి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ కోరారు. హౌసింగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని నిడుబ్రోలులో, మండలంలోని పెదపాలెం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జగనన్న లేఔట్లలో స్థలాలు పొందిన లబ్ధిదారులు డిసెంబరు నెల ఆఖరిలోగా అక్కా గృహాలు నిర్మాణం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహానికి లక్ష 80 వేల రూపాయలు తో పాటు సిమెంటు, స్టీలు సబ్సిడీ ధరలకు అందజేస్తున్నారన్నారు. అలాగే డ్వాక్రా గ్రూపు మహిళలకు తక్కువ వడ్డీ పై 35 వేల రూపాయలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేదలకు సొంతింటి కల నిజం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివేశన స్థలాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. జగనన్న లేఔట్లలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, అన్ని సౌకర్యాలు వసతులు కల్పించడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. నిడుబ్రోలు, పెద్దపాలెం గ్రామాల్లోని జగనన్న లేఅవుట్ లోని లబ్ధిదారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు హౌసింగ్ డి ఈ మోహన్ రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, వర్క్ ఇన్స్పెక్టర్ కుమారి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం సర్వేలో 'ప్రపంచంలో అత్యుత్తమ శాస్త్రవేత్తల జాబితాలో విఐటి -ఏపి

## విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు

**తుళ్లూరు మేజర్ న్యూస్:** విఐటి -ఏపి విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వే ప్రకారం 'ప్రపంచంలోని టాప్ 2% శాస్త్రవేత్తల' ప్రతిష్టాత్మక జాబితాలో నిలిచారు. ప్రొ. సచి నందన్ మొహంతి, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రొ. ఎం. అజీస్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రొ.సూరిపెద్ది శ్రీనివాస్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ప్రొ. జయేంద్ర కుమార్, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాఎం ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ ఈ నిష్ణాతులైన అధ్యాపకులకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అధ్యాపకులు వారి వారి రంగాలకు చేసిన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా ఈ గుర్తింపు రావటం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలియచేసారు. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF) మరియు ప్రపంచ QS ర్యాంకింగ్‌లపై ఇది గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా సంస్థల నాణ్యత మరియు కీర్తిని అంచనా వేయడంలో ఈ ర్యాంకింగ్‌లు ఉపకరిస్తాయని తెలియచేసారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాఎం జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ స్టాన్‌ఫోర్డ్ యొక్క 'వరల్డ్స్ టాప్ 2% సైంటిస్ట్స్' జాబితాలో విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్‌లు ఉండటం విశ్వవిద్యాలయం కీర్తికి మరొక కలికితురాయని అభివర్ణించారు. డాఎం రవీంద్ర ధూలి (డీన్, అకడమిక్ రీసెర్చ్) మాట్లాడుతూ, ఈ నలుగురు ప్రొఫెసర్స్ సాధించిన ఘనత వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను పెంపొందించడానికి మరియు విశ్వవిద్యాలయ నిబద్ధతను చాటిచెబుతుందని , విద్యారంగంలో విశ్వవిద్యాలయం ప్రతిష్ట, గుర్తింపు పెరగడానికి దోహద పడుతుందని అన్నారు.

# 7 న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి: బొల్లా



వినుకొండ మేజర్ న్యూస్: రూరల్ మండలం లోని విఠంరాజుపల్లి గ్రామం వద్ద నుండి వినుకొండ శివయ్య స్తూపం సెంటర్ వరకు పాదయాత్ర సాగుతుందని శాసనసభ్యులు బొల్ల బ్రహ్మనాయుడు అన్నారు.పట్టణం లోని తన నివాస గృహము లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినుకొండ లోని శివయ్య స్థూపం సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని, కార్యక్రమంలో మంత్రి వర్గం అందరూ పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి గా నిలిచారనీ, మంత్రి వర్గంలో బడుగు బలహీన వర్గాల వారికి ఉన్నత స్థానాలను కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అన్నారు..

**మీడియా సోదరందరికీ శుభాకాంక్షలు**

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా మీడియా సోదరులకు తీపికబురు తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నిరుపేద జర్నలిస్టు లకు ఇళ్లు నిర్మాణంకు స్థలాన్ని కేటాయించటం కోసం మంత్రి వర్గం ఆమోదం తెలిపటం శుభపరిణామం అన్నారు. వినుకొండలో నిర్మించబోయే 100 పడకల ఆసుపత్రి నిర్మాణంకు అన్ని అనుమతులు వచ్చాయని తెలిపారు. వినుకొండ లోని ఎన్ ఎస్ పి స్థలం లో నాబార్డు వారి సహకారంతో ఈ ఆసుపత్రి నిర్మాణం చేయనున్నాం అని,అలాగే వినుకొం డ లో 30 పడకల ఆసుపత్రి లో కొన్ని లక్షల రూపాయల తో సామాగ్రిని ఏర్పాటు చేయ టం జరిగిందన్నారు.వీటితో పాటు ఈపూరు లో నూతనంగా 6 కోట్ల రూపాయలతో ఆసుపత్రి నిర్మాణం, వినుకొండ లో వాటర్ సమస్య తీర్చటం, కాలువ కట్ట లపై రోడ్డు, విస్టుగుంటి నగర్ లో వాటర్ ట్యాంక్ నిర్మాణం, రైల్వే అండర్ గ్రౌండ్ నిర్మాణం, గుండ్లకమ్మ నదిపై బ్రిడ్జి నిర్మాణాలు చేయటం, మెకానిక్ అసోసియేషన్ వారికి స్థలం కేటాయించాం, అలాగే ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ లతో పాటు గోడౌన్ లు, నిర్మాణాలు, కరెంటు మరమ్మత్తులకు సబ్ స్టేషన్ లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం అని, తెలుగుదేశం పార్టీ వారు, జివి ఆంజనేయులు చేసిన అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. చేస్తున్న అభివృద్ధి ని ప్రోత్సహించకుండా, కోర్టుల ద్వారా అభివృద్ధికి అడ్డుకట్టగా జివి ఆంజనేయులు తయారు అయ్యార య్యారాన్నారు.నువ్వు చేసే ప్రతి పని ప్రజలు గమనిస్తున్నారు. రైతులను మోసం చేసిన ఘనత జివి ఆంజనేయులుది అని,నీ అసత్య అరోపణలు నమ్మేవారు ఎవరూ లేరూ ఆంజనేయులు అని ఏద్దేవా చేసారు. అప్పుడూ ఇప్పుడూ, ఒకే సవాలు., నా 175 ఎకరాల్లో ఒక్క సెంటు అయినా ప్రభుత్వం భూమి ఉంటే మెత్తం నీ పేరు మీద రాస్తా అని,ప్రభుత్వ భూములను కాజేయాలనే ఆలోచన నీది ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమి ఎక్కడా లేదని రిపోర్టు ఇచ్చినా నా పై పచ్చ మీడియా సహాయం తో నా పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి అరోపణలు చేయటం మానుకో జివి నీ హెచ్చరించారు.సిటు లేదనే ఆవేదన లో పిచ్చి పట్టి పిచ్చి మాటలు జివి ఆంజనేయులు మాట్లాడుతున్నారన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు స్వెనం, పి ఎస్ ఖాన్,చిన్నాబ్బాయి, లు పాల్గొన్నారు.

## గ్యార్మీ పండుగకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ జాన్ సైదా వితరణ



చిలకలూరిపేట, మేజర్న్యూస్: పట్టణంలోని గుర్రాల చావిడి లో జరిగే గ్యార్మీ పండుగకు స్థానిక జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సైదావితరణ చాటుకుంనారు. పండుగ రోజు జరిగే అన్నదాన కార్యక్రమం కోసం 10 వేలు రూపాయలు విరాళ్లాన్ని ఆ సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా ఆదేశాలతో సంస్థ సభ్యులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, పట్నం కరిముల్ల, బాబు కరీముల్ల, తాపీ మేస్త్రి బాజీ, బాబు,లాలు, జుబేర్ పాల్గొన్నారు.

## రేణుక అమ్మవారి ఆలయ ప్రతిష్ట



చిలకలూరిపేట, మేజర్న్యూస్: మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో శ్రీ రేణుక అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు శనివారం తెల్లవారుజామున అమ్మవారి విగ్రహ ప్రతిష్ట తో పూర్తయింది. ఈ సందర్భంగా ఆలోకం ఇంటి పేరు కలిగిన వారితో పాటు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. అమ్మవారి పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన వేలాదిమందికి భారీ అన్న ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గోన్నారు.

## యడ్లపాడులో అనాథ వృద్ధురాలు



చిలకలూరిపేట, మేజర్న్యూస్: మండల కేంద్రమైన యడ్లపాడు జాతీయ రహదారి ప్రక్కన 75 సంవత్సరముల వయసు గల వృద్ధ మహిళ అనాథగా పడివుంది. ఆమె ను ఆరా తీయగా సరైన సమాచారం చెప్పలేక పోతుంది. ఎవరో ఈ వృద్ధురాల నిని ఇక్కడికి తీసుకు వచ్చి వదిలేసి ఉంటారని స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు స్పందించి వృద్ధ మహిళను గుంటూరులోని నిర్మల్ హృదయ్ ఆశ్రమంలో చేర్చారు. మహిళా ఆచూకీ తెలిసినవారు ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ లేదా గుంటూరు నిర్మల హృదయ్ ఆశ్రమం నందు సంప్రదించాలని పోలీసులు కోరారు.

## టిడిపి జెండాను తొలగించటం హేయమైన చర్య



మాచర్ల, మేజర్న్యూస్: శుక్రవారం వైఎస్ఆర్సిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఉన్న తెలుగుదేశం పార్టీ జెండాను తొలగించటం హేయమైన చర్య అని మాచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ జెండాను చూసినా భయపడుతున్నారని, అందుకే మున్సి పాలిటీ అధికారులకు చెప్పి జెండాను తొలగించారన్నారు. ప్రజల్లో వైఎస్ఆర్సిపి పార్టీపై నమ్మకం పోయిందని అది వాళ్లకు కూడా తెలుసు కనుకనే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ఓటమి తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెరదుర్గారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్. మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ భాష. బండ్ల శ్రీను. మంజుల అంజి. టిడిపి సీనియర్ నాయకుడు బాలశౌరి. గుండాల శ్రీను. రాణిశెట్టి సైదారావు. మంజుల వెంకటేశ్వర్లు. భవాని శంకర్. మాచర్ల బాబు. చల్ల హరిబాబు. కొమెర శీను. బత్తుల కోటి.జ్యోతి అంజి. దేరంగుల పెద్దదాస రయ్య. మాచర్ల జకరయ్య. బత్తుల చిన్నబ్బాయి ఎస్ కే జానీ. ముసిని రమేష్. దేరంగుల ఏడుకొండలు. కామినేని వీరాం జనేయులు కామినేని వీరాంజనేయులు నిమ్మల శ్రీనివాసరావు. మంగమ్మ. ఆశీర్వాదం. రాయపాటి ఏసమ్మ. చెరుకుపల్లి భూషణ్ కుమారి ధనలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## ములకలూరులో ఆయుష్ ఆరోగ్య వారోత్సవం



నూజెండ్ల, మేజర్న్యూస్: మండలం లోని ములకలూరు గ్రామంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య మేళ ఎస్ బి రాజేంద్ర కుమార్ కమిషనర్ డాక్టర్ పద్మ జాతి ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారము గ్రామంలో ఆయుష్ మేళ నిర్వహించి సుమారు 54 మందికి బిపి పరీక్షలు, ఆరోగ్యం పైన అవగాహన కలిగించి దీర్ఘకాలిక వ్యాధులకు వాత వ్యాధులకు రక్త చాపముకు మధుమేహంనకు ఆమ్లపితం వ్యాధికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు పంతులు వెంకటేశ్వర్లు మహాలక్ష్మి ఆశాకార్యకర్త మరియమ్మ, గంగమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి విమర్శలపై బిజెపి నాయకుల కౌంటర్



మాచర్ల,మేజర్న్యూస్: లివైఎస్సార్సీపీ నాయకుడు విజయసాయి రెడ్డి శుక్రవారం రెంటచింతలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి పై చేసిన ఆరోపణలను బిజెపి నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ అవినీతి ఆరోపణపై జైలు లో 16 నెలలు ఉన్న విజయసాయిరెడ్డి పురంధేశ్వరి పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన తరు వాత అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. దేశంలో ప్రతి చిరు వ్యాపారి డిజిటల్ పేమెంట్ ఏర్పాటు చేస్తుంటే ఎందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మద్యం దుకాణాలలో డిజిటల్ పేమెంట్ను అందుబాటులో తీసుకొని రాలేదో రాష్ట్ర ప్రజలకు తెలియ జేయాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నా గుంతలు పూడ్చడం చేతగాని ప్రభుత్వం ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు.

## పల్నాడు జిల్లాలో కరువు మండలాలను ప్రకటించాలి: జనసేన



మాచర్ల టౌన్, మేజర్న్యూస్: పల్నాడు జిల్లాలో కరువు తాండవిస్తున్నా కనీసం ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం దారుణమని జనసేన నాయకులు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ శుక్రవారం మాచర్ల లో జరిగిన వైయస్ఆర్సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర లో ప్రజా సమస్యలే ప్రస్తావించలేదని, నాలుగున్నర ఏళ్ళు గడిచిపోయిన తర్వాత వరికపుడిసెల ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం ఏంటని, గత ప్రభుత్వ హయాంలో 6 నెలల ముందు శంకుస్థాపన చేసిన పనులను నమ్మకూడదని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పలేదా అని ప్రశ్నించారు. సీఎం జగన్ తమకు పదవులు ఇచ్చారంటూ బస్సు యాత్రలో వైసీపీ ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం సరికాదని, పదవులు పొంది ప్రజలకు ఏం చేశారనేదే ముఖ్యం అని అన్నారు. అధికార పార్టీ కార్యక్రమాల కోసం పాఠశాలలు మూసివేయించడం దారుణం అని అన్నారు. రానున్నది జనసేన తెలుగు దేశం ఉమ్మడి ప్రభుత్వమేనని ఆ ప్రభుత్వంలో వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేసి రైతులు కష్టాలను తప్పకుండా తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, తోటకూర శ్రీనివాసరావు, గంధం మల్లయ్య మరియు లాల్ కృష్ణ, అరిగెల వెంకటరామయ్య, గొబ్బూరి లక్ష్మణ్, వెంకటేష్ నాయక్, రాంప్రకాష్, సాయి పాల్గొన్నారు.

# TSPSC Group-I (Prelims) PREVIOUS PAPER

(గత వారం తరువాయి....)

**88.“భారతదేశం యొక్క ఈ వజ్రం, మహారాష్ట్ర యొక్క ఈ ఆభరణం ఈ కార్మికుల యువరాజు........ అతనిని చూసి అనుకరించడానికి ప్రయత్నించండి”. అని గోపాల కృష్ణ గోఖలే గురించి ఎవరు వ్యాఖ్యానించారు?**

1. బి.ఆర్.నంద  2. బాల్ గంగాధర్ తిలక్
3. మహాత్మాగాంధీ  4. జి.వి. జోషి

**89.దక్షిణ భారతదేశం నాట్యానికి సంబంధించిన స్వచ్ఛమైన శాస్త్రీయ పద్ధతులకు నిలయం. ఆంధ్ర మరియు తమిళనాడులలో దేవదాశీలు ఒంటి నృత్యము మరియు నృత్య-నాటకములను ప్రదర్శిస్తూ ఈ నృత్య సంప్రదాయాన్ని సజీవంగా ఉంచారు. దక్షిణ భారతదేశంలో ఈ నృత్య నాటకాలను ఏమని పిలుస్తారు?**

1. చౌ నృత్యము  2. కురవంజీలు
3. ఆంగిక అభినయం  4. ఆలంబనం

**90.సిక్కులకు సంబంధించి క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :**

ఎ. గోయింద్‌వాల్ గ్రామంలో గురు అమర్ దాస్ నిర్మించిన 84 మెట్ల బావి సిక్కుల మొదటి పుణ్యక్షేత్రం అయింది.
బి. 1589లో గురు అర్జున్ దేవ అమృత్‌సర్‌లో హర్‌మందిర్ సాహిబ్ దేవాలయం (స్వర్ణ దేవాలయం) నిర్మించాడు.
సి. హర్‌మందిర్ సాహిబ్ ఎదురుగా అకాల్ తక్త్ అని పిలువబడే ఒక ఎత్తైన వేదికను గురు హర్‌గోవింద్ నిర్మించాడు.
డి. 1699లో గురు గోవింద్ సింగ్ శివాలిక్ పర్వత ప్రాంతంలోని ఆనంద పూర్‌లో ‘ఖాల్సా’ ను ప్రవేశపెట్టి అక్కడ స్థిరపడ్డాడు.
పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. ఎ మరియు బి  2. ఎ,బి మరియు సి
3. బి,సి మరియు డి  4. ఎ,బి,సి,డి

**91.రాజ్యాంగంలోని కింది ప్రకరణలను వాటి సంబంధిత నిబంధనలతో జతపరచండి :**

| ప్రకరణ | నిబంధన |
|---|---|
| ఎ. ప్రకరణ-19 | 1. ప్రజాశాంతి, భద్రతలకు లోబడి మత కార్యకలాపాలు జరపడం |
| బి. ప్రకరణ-21 | 2. మానవ అక్రమ రవాణ, బలవంతపు వెట్టిచాకిరి నిషేదము |
| సి. ప్రకరణ-23 | 3. వాక్ స్వాతంత్ర్యం మొదలైన వాటికి సంబంధించిన కొన్ని హక్కులు |
| డి. ప్రకరణ-26 | 4. కొన్ని సందర్భాలలో అరెస్టు మరియు నిర్బంధం నుండి రక్షణ |
| | 5. వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కుల రక్షణ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

1. ఎ-3, బి-5, సి-2, డి-1
2. ఎ-4, బి-3, సి-1, డి-2
3. ఎ-5, బి-4, సి-2, డి-3
4. ఎ-5, బి-2, సి-1, డి-3

**92.వ్యక్తి నిర్బంధ చట్టబద్ధతకు సవాలు ఎదురైనపుడు :**

1. రిట్ ఆఫ్ సెర్సియోరరీ దాఖలుచేయబడుతుంది.
2. రిట్ ఆఫ్ హెబియస్ కార్పస్ దాఖలు చేయబడుతుంది.
3. రిట్ ఆఫ్ మాండమస్ దాఖలు చేయబడుతుంది
4. రిట్ ఆఫ్ కోవారంటో దాఖలు చేయబడుతుంది.

**93.ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :**

ఎ. సామాజిక, ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యంతో కూడిన సమసమాజ స్థాపనకు రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల కల్పనను అత్యున్నత విలువలుగా ఆదేశిస్తుంది.
బి. సమసమాజ సామాజిక క్రమాన్ని స్థాపించడానికి, రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులు, రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు అనే మూడు అంశాలు సామాజిక-ఆర్థిక న్యాయ సాధన మార్గాన్ని సుగమం చేస్తాయి.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి?



1. ఎ మాత్రమే  2. బి మాత్రమే
3. ఎ మరియు బి రెండూ
4. ఎ మరియు బి రెండూ కావు

**94. కింది వాటిలో ఏది భారత సుప్రీంకోర్టు అప్పీలు అధికార పరిధి కాదు?**

1. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య జరిగే వివాదాలకు సంబంధించిన కేసులు
2. రాజ్యాంగ వివరణకు సంబంధించిన కేసులు
3. ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని సివిల్ కేసులు
4. ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని క్రిమినల్ కేసులు.

**95. కింది వారిలో భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు ఎవరు?**

ఎ. అమర్జిత్ కౌర్  బి. బేగం ఐజాజ్ రసూల్
సి. హంసా జీవరాజ్ మెహతా
డి. కమలా ముఖర్జీ  ఇ. రేణుకా రే
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

1. ఎ,బి,డి మరియు ఇ మాత్రమే
2. ఎ,సి మరియు డి మాత్రమే
3. బి,సి మరియు ఇ మాత్రమే
4. బి,సి,డి మరియు ఇ మాత్రమే

**96.‘ఆపరేషన్ బ్లూ స్టార్’ కి సంబంధించి కింది వాటిని పరిగణించండి :**

ఎ. ఇది భారత సైన్యం చేపట్టిన ఒక అతిపెద్ద అంతర్గత భద్రతా మిషన్
బి. హర్మందిర్ సాహెబ్ కాంప్లెక్స్‌లో ఆయుధాలను పోగుచేసుకుంటున్న సిక్కు తీవ్రవాదులను తొలగించడం దీని లక్ష్యం.
సి. ఆపరేషన్ బ్లూ స్టార్ జులై 1 నుండి జులై 8, 1985 మధ్య అమృత్‌సర్‌లో జరిగింది.
పై వ్యాఖ్యలలో ఏది సరైనది?

1.ఎ మరియు బి మాత్రమే
2. ఎ,బి మరియు సి
3. బి మరియు సి మాత్రమే
4. బి మాత్రమే

**97. శాసన మండలికి సంబంధించి కింది వాటిని పరిగణించండి :**

ఎ. కౌన్సిల్ శాశ్వత సభ, మూడింట ఒక వంతు సభ్యులు రెండేళ్ళలో పదవి విరమణ చేస్తారు.
బి. శాసనమండలి మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట ఒకవంతును స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకుంటారు.
సి. రాష్ట్రంలో నివసిస్తున్న మూడు సంవత్సరాల స్థాయి పట్టభద్రులతో కూడిన ఓటర్ల ద్వారా పన్నెండవ వంతు సభ్యులు ఎన్నుకోబడతారు.
పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. ఎ,బి మరియు సి
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ మరియు సి మాత్రమే
4. బి మరియు సి మాత్రమే

**98. ఈ కింది వారిలో ఎవరు తమ పదవిలో అధికారాలు, విధుల నిర్వహణ, పనితీరుపై ఏ న్యాయస్థానానికి జవాబుదారిగా ఉండరు?**

ఎ. రాష్ట్రపతి  బి. ప్రధానమంత్రి
సి.న్యాయశాఖామంత్రి  డి. ఒక రాష్ట్ర గవర్నర్
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ మరియు డి మాత్రమే
4. ఎ,బి మరియు డి మాత్రమే

**99. ఈ కింది వాటిని పరిగణించండి :**

ఎ. సామాన్యులకు నష్టం కలిగించే విధంగా సంపద కేంద్రీకరణను నిరోధించడం.
బి. బాల్యం, యువతకు దోపిడి నుండి రక్షణ
సి. పౌరులందరికి తగిన జీవనోపాది మార్గాలు
డి. సమాజపు భౌతిక వనరులను సాధారణ శ్రేయస్సు కొరకు సక్రమంగా పంపిణీ చేయడం.
పై అంశాలు వీటిలో భాగం :

1. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు
2. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు
3. రాజ్యాంగంలోని రాష్ట్రాల జాబితా
4. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు.

**100.ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :**

ఎ. భారత రాజ్యాంగంలోని ప్రకరణ 356 ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించడానికి సంబంధించినది.
బి. ఆర్థిక, అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సమయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్నుల విభజనకు సంబంధించిన నిబంధనలను రాష్ట్రపతి నిలిపివేయవచ్చును.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి?

1. ఎ మాత్రమే  2. బి మాత్రమే
3. ఎ మరియు బి రెండూ
4. ఎ మరియు బి రెండూ కావు.

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 88. 2 | 89. 2 | 90. 4 | 91. 1 | 92. 2 |
| 93. 3 | 94. 1 | 95. 3 | 96. 1 | 97. 1 |
| 98. 3 | 99. 2 | 100. 2 | | |

## రైల్‌టెల్ మేనేజర్ పోస్టుల భర్తీ




దేశంలోని రైల్వేస్టేషన్‌లలో పబ్లిక్ వై-ఫైని అందించడం ద్వారా రైల్వేస్టేషన్‌లను డిజిటల్ హబ్‌లుగా మార్చేందుకు రైల్‌టెల్ భారతీయ రైల్వేలతో కలిసి పనిచేస్తోంది. మొత్తం 6108 స్టేషన్‌లు రైల్‌టెల్ రైల్‌వైర్ వై-ఫైతో ప్రత్యక్షంగా ఉన్నాయి. ఈ మేరకు రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

న్యూఢిల్లీలోని రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజర్ పోస్టులభర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ సంస్థలోని 81 పోస్టులను భర్తీ చేస్తుంది. భారతదేశంలో ఎక్కడైనా పని చేయాలనుకునే అభ్యర్థులు రైల్‌టెల్ రిక్రూట్‌మెంట్ 2023కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నవంబర్11, 2023 దరఖాస్తు చేయడానికి చివరి తేదీ. రైల్‌టెల్ రిక్రూట్‌మెంట్ 2023 అధికారిక నోటిఫికేషన్ ప్రకారం.. మొత్తం 81 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో డిప్యూటీ మేనేజర్- 21 నుండి 30 సంవత్సరాలు, మేనేజర్- 23 నుండి 30 సంవత్సరాలు, సీనియర్ మేనేజర్- 27 నుండి 34 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలని సూచించారు. సంబంధిత వర్గానికి వయో సడలింపు ఉంది. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్య ర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డ్ నుండి B.Sc, BE/B.Tech, M.Sc, MCA పూర్తి చేసి ఉండాలి.

రైల్‌టెల్ రిక్రూట్‌మెంట్ 2023 కోసం అభ్యర్థుల ఎంపిక ఆన్‌లైన్‌పరీక్షలు మరియు ఇంటర్వ్యూల ఆధారంగా ఉంటుంది. ఎంపిక ప్రక్రియ వివరాలు షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులకు తర్వాత తెలియజేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రిక్రూట్‌మెంట్ 2023 కోసం అభ్యర్థుల ఎంపిక ఆన్‌లైన్ పరీక్షలు మరియు ఇంటర్వ్యూల ఆధారంగా ఉంటుంది. ఎంపిక ప్రక్రియ వివరాలు షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులకు తర్వాత తెలియజేస్తారు. అభ్యర్థులు రూ. 1200 దరఖాస్తు రుసుము మరియు SC/ST/PwBD కేటగిరీ అభ్యర్థులు రూ. 600. ఆన్‌లైన్ దరఖాస్తు చెల్లించాలి. రిక్రూట్‌మెంట్‌లో ఎంపికైన డిప్యూటీ మేనేజర్‌కు నెలకు 40,000-1,40,000. మేనేజర్ పోస్టుకు నెలకు 50,000 నుండి 1,60,000 రూపాయలు, సీనియర్ మేనేజర్‌కు 60,000 నుండి 1,80,000 రూపాయల జీతం లభిస్తుంది.

దరఖాస్తు సమర్పణ ఇప్పటికే ప్రారంభమైంది. దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించడానికి చివరి తేదీ నవంబర్ 11. అర్హత గల అభ్యర్థులు రైల్‌టెల్ అధికారిక వెబ్‌సైట్ railtelindia.com ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

# చిత్తశుద్ధి గల నేత చదలవాడ: ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

### మాజీ ఎమ్మెల్యే చదలవాడ జయరాంబాబు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అప్పిరెడ్డి, కావటి, గిరి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గుంటూరు అభివృద్ధికి ఏనాడో చిత్తశుద్ధితో నడుం బిగించిన నిబద్ధత గల నేత చదలవాడ జయరాంబాబు అని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు మాజీ ఎమ్మెల్యే చదలవాడ జయరాంబాబు వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు రఘు లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం సమీపంలో ప్రత్యేకంగా నెలకొల్పిన జయరాంబాబు కాంస్య విగ్రహాన్ని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరి, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) తదితరులతో కలిసి లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బలహీన వర్గాలకు చెందిన ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన చదలవాడ జయరాంబాబు ప్రజాసేవ పట్ల మక్కువతో రాజకీయాల్లో ప్రవేశించి అంచెలంచెలుగా శాసనసభ్యుడి స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. క్రమశిక్షణ, అంకితభావంతో రాజకీయాల్లో పని చేశారు కనుకనే ఆ స్థాయికి చేరుకోగలిగారని తెలిపారు. ఆయన హయాంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి బాటలోనే పయనించినట్లు వెల్లడించారు. నేటి తరం నాయకులు చదలవాడ జయరాంబాబు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని ఆయన కోరారు. జయరాంబాబు కాంస్య విగ్రహం ఏర్పాటు చేసిన ఆయన తనయుడు రఘును లేళ్ళ అప్పిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీవించిన రాజకీయ నేతల జాబితాలో చదవవాడ జయరాంబాబు ముందు వరుసలోనే ఉంటారని తెలిపారు. ఎమ్మెల్యే అయినప్పటికీ



సాదాసీదాగా గడిపిన ఆయన జీవన విధానం అందరికీ అనుసరణీయమని చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, అటువంటి మహానుభావుడు తనకంటే ముందే తన నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేయడం, ఆయన విగ్రహాన్ని తన నియోజకవర్గంలోనే ఏర్పాటు చేయడం శుభపరిణామంగా అభివర్ణించారు. జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) మాట్లాడుతూ, గుంటూరు జిల్లా రాజకీయాల్లోనే విలక్షణమైన నేతగా గుర్తింపు పొందిన చదలవాడ జయరాంబాబు స్నేహశీలి, సహృదయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాంబాబు తనయుడు చదలవాడ రఘు, కార్పొరేటర్లు వంగల హేమలతా వీరారెడ్డి, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ సుభాని, చదలవాడ జయరాంబాబు అభిమానులు, విగ్రహ కమిటీ సభ్యులు ఫ్రాంక్లిన్, మిరియాల వీరయ్య, ఇక్కుర్తి రాజారావు, కాకుమాను రత్నరాజు, సూదాని మోహన్ రఘురామ్, ఆలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాలను అక్కున చేర్చుకున్న జగనన్న

- **రాష్ట్రం అంబేద్కర్ భావజాలం ముందుకెళ్తోంది: మంత్రి మేరుగ నాగార్జున**
- **ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అధికారమిచ్చిన జగనన్న: మంత్రి ఆదిమూలపు సురేష్**
- **బీసీల బంధువుగా కులగణన చేయాలని జగన్ నిర్ణయం: మంత్రి చెల్లుబోయిన**
- **మహిళలకు 31 లక్షల ఇంటిస్థలాలిచ్చిన సీఎం జగన్: ఎమ్మెల్యే ముస్తఫా**
- **అడుగడునా బ్రహ్మారథం పట్టిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు.**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అనాదిగా నిరాదరణకు గురైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను సీఎం వైయస్ జగన్ అక్కున చేర్చుకున్నారని గుంటూరు ఈస్ట్ నియోజకవర్గంలో శనివారం బస్సు యాత్రలో పాల్గొన్న వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు కొనియాడారు. సామాజిక సాధికారత దిశగా అడుగులు వేయించి రాజ్యాధికారంలో ఎస్టి,ఎస్సి,బిసి,మైనారిటీలను భాగస్వాముల్ని చేశారని చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్ర గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, ఆళ్ళ ఆయోధ్యరామిరెడ్డి,జడ్ పి ఛైర్మన్ క్రిష్టినా,ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు ముస్తఫా, హఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్,పోతుల సునీత, చంద్రగిరి ఏసురత్నం,నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు,పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి.
మేరుగ నాగార్జున, మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ లాంటి ఉద్దండులు సామాజిక విప్లవం కోసం ఉద్యమాలు చేశారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలను అక్కున చేర్చుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న సామాజిక విప్లవానికి తెర తీశారని చెప్పారు. రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలకు సామాజిక సాధికారత ను జగనన్న. కల్పించాలని చెప్పారు. మైనార్టీలకు వైయస్సార్ ఇచ్చిన రిజర్వేషన్ సాక్షిగా జగనన్న అందించిన పాలన చూస్తున్నాం. అన్నారు 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తి దేశంలో 22వ స్థానంలో ఉండేది. ఈరోజు స్థూల ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. మంత్రి చెప్పారు. తలసరి ఆదాయంలో టీడీపీ హయాంలో ఏపీ 17వ స్థానంలో ఉంటే నేడు 9వ స్థానంలోకి వచ్చాం. సంపద అందరికీ పంచడం వల్లనే ఇది సాధ్యమైంది ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఏ ఒక్కరూ చేయి చాచాల్సిన అవసరం లేదు. ఎక్కడా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాల్సిన పని లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆత్మరక్షకుడు జగనన్న. అని చెప్పారు జగనన్న ఆరోగ్య సురక్షతో జబ్బులను జల్లెడ వేసి పట్టేస్తూ వాటికి తగిన చికిత్స




చేయిస్తున్న జగనన్నకు అందరూ అండగా నిలవాలని కోరారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బంధువుగా రాష్ట్రంలో కులగణన చేయాలని సీఎం జగన్ నిర్ణయించారన్నారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అని చంద్రబాబు అన్నారు. మత్స్యకారుల తోలు తీస్తానన్నాడు. నాయీబ్రాహ్మణుల తోకలు కత్తిరిస్తానన్నాడు. మైనార్టీలకు మంత్రి పదవి కూడా ఇవ్వలేదనీ ధ్వజమెత్తారు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, మాట్లాడుతూ. 2019లో జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. పేదలు పేదరికంలో మగ్గకూడదని ఇంటి స్థలాలు ఇచ్చారు ఆకలి బాధ ఉండరాదని, ప్రతి వ్యక్తీ ఆర్థికంగా నిలదొక్కుకొనేలా జగనన్న చేశారు. ఓటు బ్యాంకుకే పరిమితమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అన్ని రకాలుగా తలెత్తుకొనే తిరిగేలా చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జగనన్న. వలనే సాధ్యమైంది అన్నారు ఆర్థిక ఇబ్బందులున్నా వెనకడుగు వేయలేదు. ఎన్నో పథకాలు రూపొందించి పేదరికం రూపుమాపే దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారనీ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని క్యాంపులు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 31 లక్షల మందికి మందికి ఇళ్లస్థలాలు ఇచ్చారన్నారు. మరో మైనార్టీ ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ జగనన్న ప్రజలకు ఏమి మేలు చేస్తున్నారనేది ... హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్న పవన్, చంద్రబాబు, లోకేష్ లకు అర్థం కాదనీ విమర్శించారు. ఎండలో చెమటోడ్చి పిల్లల కోసం కష్టపడే వారికి జగనన్న ప్రభుత్వం విలువ తెలుస్తుందన్నారు. మైనార్టీలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత వైయస్సార్ దే. అని చెప్పారు. మైనార్టీలకు డిప్యూటి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చిన జగనన్న. మైనార్టీల పిల్లల చదువులకు కూడా సాయం చేస్తున్నారన్నారు. వైయస్సార్‌ను హృదయంలో పెట్టుకున్నట్లే జగనన్నను ఎస్సి,ఎస్టి, బిసి,మైనారిటీలు కాపాడు కోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

## పేదరిక నిర్మూలనే తెదేపా ధ్యేయం

### కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు, మేజర్ న్యూస్:** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా టీడీపీ ప్రణాళికలు రూపొందించిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. శనివారం 38వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు మానం శ్రీనివాస్, కార్పొరేటర్ మానం పద్మ శ్రీల నేతృత్వంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం చేస్తూ టీడీపీ అమలు చేయనున్న సిక్స్ పథకాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... గత నాలుగేళ్లుగా అధికార వైసీపీ ప్రజలను పీడించి సర్వనాశనం చేసిందన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను గుర్తించి ప్రతి కుటుంబానికి అండగా ఉండేలా పథకాల రూపకల్పన చేశారన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తారన్నారు. ప్రస్తుతం మోసపూరిత ప్రభుత్వం నడు స్తుందని ఈ మోసపూరిత ప్రభుత్వంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని టీడీపీని గెలుపించుకుని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, జానీ బాషా, ఆలపాటి మురళి,కఠారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాహనముల తనిఖీ



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి శాయిబాబా ఆలయం–నందివెలుగు రోడ్డులో శనివారం తెనాలి పోలీసు మరియు రవాణా సిబ్బంది (ఆర్ టి ఓ)సంయుక్తముగా కలసి వాహనదారులను ఆపి తనిఖీ చేశారు, వాహనదారులకు హెల్మెట్ , సరైన పేపర్లు , సెల్ ఫోన్ డ్రైవింగ్ పై కౌన్సిలింగు ఇవ్వటం డ్రైవింగ్ నియమ నిబంధనలు వివరించటం జరిగంది. ఈ వాహనాల తనీఖీలో నియమావళి తీవ్ర ఉల్లంఘించిన వారినండి 1.30 వేలు అపరాథ రుసుం విథించారు . ఈ తనిఖీలలో ఆర్టీవో ప్రసాద్ మోటారు వాహన ఇన్స్పెక్టర్ రాఘవ ట్రాఫిక్ ఎస్ ఐ శివరామయ్య లు రమేష్ 2 టౌన్ సబ్బయ్య1 టౌన్తో పాటు సిబ్బంది పాల్గొన్నారు .

- నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేసిన అధికారులు
- సిబ్బంది కొరత తీవ్రం
- రోడ్డు ప్రక్క బండ్లపై యదేచ్ఛగా కల్తీ పదార్థాలు విక్రయం
- తుస్సుమంటున్న తనిఖీలు
- తూతూ మంత్రంగా కేసులు నమోదు

# ఏ తిండీ.. నమ్మలేమండి..!

**రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హొటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలోకల్తీజరుగుతోందని రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడవుతోంది. వెన్న, నెయ్యి, పాల ఉత్పత్తుల్లో 26 శాతం నాసిరకంగా ఉన్నాయని వెల్లదవుతోంది. తాజాగా హొటల్ తిండిలో 22% హానికర పదార్థాలు ఉన్నాయని తేల్చారు. దీంతోపాటు పండ్లు, నూనెలు, పప్పుల్లోనూ ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. ఈ విషయం ఆహార పరిరక్షణ నమూనాల్లో వెల్లడైనట్లు చెబుతున్నారు. పేరున్న రెస్టారెంట్లో బిర్యానీ తింటున్నారా? అది రుచికరంగా ఉండేందుకు కొన్ని రసాయనాలు కలిపి ఉండొచ్చు!ఐస్‌క్రీమ్‌ను చూడగానే తినకుండా ఉండలేకపోతున్నారా? ఐస్ క్రీమ్ లో వాడే పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు దాగిఉండొచ్చు! రోడ్డు పక్కన బండిలో వేగుతున్న మిర్చీ బజ్జీలను చూడగానేనోరూరుతోందా? జాగ్రత్త.. ఆ నూనె నాణ్యత ప్రశ్నార్థకమే! ఇవి అనుమానాలు కాదు. ఇటీవలరాష్ట్రఆహారపరిరక్షణాధికారుల తనిఖీల్లో వెలుగుచూసినవాస్తవాలు.......**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో..** రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హొటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతూనే ఏ ఏ పదార్థాలలో ఈ కల్తీ జరుగుతుందో ఇటీవల రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైంది గుంటూరు జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హొటల్స్, టిఫిన్ బళ్ళు బజ్జి, ఇతర రకాల స్నాక్స్ విక్రయించే బళ్ళు, వారు వాడే నూనెలు, పదార్థాలు దాదాపు 60 నుంచి 70 శాతం కల్తీ ఉంటుందా అని చెబుతున్నారు. టీ పొడి, పాలు, పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు, నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు, నిల్వ, తీపి పదార్థాలు, హొటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకూ అన్నింటిలోనూ నాణ్యత ప్రమాణాలు తీసి కట్టుగా మారాయని తెలుస్తోంది. ఫుడ్ కంట్రోల్ విభాగం అధికారులు దాడులు చేసి పట్టుకున్నా వదిలేస్తున్న సంఘటనలు గుంటూరు జిల్లాలో అనేకం ఉన్నాయి. కల్తీ నిరోధక చట్టం కింద నమోదు చేసినా నిందితులు శిక్షణ పడకుండా తప్పించుకుంటున్నారు.ఆహార పరిరక్షణాధికారులు ఏప్రిల్-2021 నుంచి మార్చి-2022 వరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా వేర్వేరు నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించగా.. ఇందులో దాదాపు 10% పదార్థాలు హానికరం, నాసిరకం, నకిలీవని వెల్లడైంది. వీటిలో దాదాపు 4 శాతం నమూనాలను హానికరమైనవిగా గుర్తించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని ఆహారాలను తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అప్పటికప్పుడు కనిపించే జీర్ణకోశ సమస్యలే కాకుండా.. దీర్ఘకాలంలో క్యాన్సర్‌వంటిప్రమాదకరమైన వ్యాధుల బారినపడే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సిబ్బంది కొరతే అసలు కారణం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. గ్రామీణ ప్రాంతంలో ప్రతి లక్ష మంది జనాభాకు ఒక ఆహార పరిరక్షణాధికారి, పట్టణ, నగర ప్రాంతాల్లో ప్రతి 50 వేల జనాభాకు ఒక అధికారి ఉండాలి. అయితే రాష్ట్రంలో 'ఆహార పరిరక్షణాధికారుల (ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్) పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. దీంతో ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన నమూనాల సేకరణ, ప్రయోగశాలల్లో పరీక్షలు, నిత్యం పర్యవేక్షణ తదితర ప్రక్రియలుతూతూమంత్రంగా కొనసాగుతున్నాయనే విమర్శలున్నాయి. ఇటీవల 2020-21 సంవత్సరానికి ఆహార పరిరక్షణ నాణ్యత ప్రమాణాల సంస్థ కొన్ని లెక్కలను (ఎఫ్ఎస్ఎస్ఏఐ) విడుదల చేయగా.. ఇందులో మానవ వనరులు, సమాచార సేకరణ కేటగిరీలో రాష్ట్రంలో అనేక జిల్లాలకు 20 మార్కులకు గాను ఏడ నుంచి ఎనిమిది మాత్రమే వచ్చినట్లు తెలిసింది. గుంటూరు జిల్లా ఈ విషయంలో బాగా వెనకబడిపోయింది. జిల్లాలో ఆహార పరిరక్షణాధికారి కూడా లేరు. ఆహార పరిరక్షణ సంస్థ లోకొత్తగా కొంతమందిని నియమించడానికి ప్రభుత్వం అనుమతించినా.. ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. ఎన్ని నమూనాలు తీశారు? ఎన్నింటిని ల్యాబ్‌లకు పంపించారు? అనే అంశాలనూ మార్కుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకుంటారు. అయితే మానవ వనరుల కొరత కారణంగా ఆ వేగం మందగించింది. ఈ అంశంలో 30 మార్కులకు గాను చాలా తక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది..

**నిబంధనలు ఇలా..** రోడ్డు పక్కన మిర్చీ బజ్జీలు విక్రయించే బండ్లు మొదలుకొని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, నిల్వ ఆహార ఉత్పత్తులు, రెస్టారెంట్ల వరకూ అన్ని స్థాయుల్లోనూ ఆహార పరిరక్షణ అధికారులు క్రమం తప్పకుండా ఆహార నమూనాలను సేకరించి, వాటిని పరీక్షల కోసం పంపించాలి. ఇది జిల్లాలో ఎక్కడా జరిగిన దాఖలాలు కనిపించడం లేదు.ప్రమాణాలు లేనివి మూడు రకాలు: 1. హానికరం 2. నకిలీ (మిస్ బ్రాండెడ్) 3. నాసిరకం. ఈ మూడింటిపై కేసు నమోదు చేస్తారు. గతంలో కొన్ని కేసులు నమోదు చేసిన శిక్షణ పడినట్లుగా ఎక్కడా కనిపించవు.హానికరం..నాణ్యత లోపం..నకిలీ పలు రకాలుగా సాగుతోంది.

వెన్న, నెయ్యి, ఐస్‌క్రీములు, ఇతర పాల ఉత్పత్తుల్లో 26.31 శాతం

- మాల్స్‌లో విక్రయించే నిల్వ పచ్చళ్లు, హొటళ్లలోని ఆహారాల్లో దాదాపు 22 శాతం నకిలీ ఉన్నట్లు తెలుస్తోంది.
- మిఠాయిలకు వినియోగించే పదార్థాల్లో 12.10 శాతం కల్తీ ఉన్నట్లు గుర్తించారు.పండ్లు, కూరగాయల ఉత్పత్తులు (ఉదా?? జామ్, జెల్లీస్) తదితరాల్లో 10.05 శాతం
- కేకులు, బిస్కెట్లు, బన్నులు, పఫ్‌లు, సమోసాలు, తదితర బేకరీ ఉత్పత్తుల్లో 9.5 శాతం ఉంది టీ, కాఫీ, కోకో, చికోరీ తదితర పొడుల్లో 8.73 శాతం

పాలల్లో 8.23 శాతం

చిప్స్ లాంటి నిల్వ పదార్థాల్లో 8 శాతం

వంటల్లో వాడే నూనెలు, వనస్పతిలలో 7 శాతం

ఉప్పులో 4.48 శాతం ఉన్నట్లు తెలుస్తోంది.

గింజధాన్యాలు, వాటి ఉత్పత్తుల్లో 2 శాతం

సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసుల్లో 1.36 శాతం వీటికిసంబంధించిన పొడుల్లో 5.21 శాతం ఉంది. సుపారీ, పాన్ మసాలా, గుట్కా తినడం ఆరోగ్యానికి ప్రమాదకరం కాగా.. ఈ ఉత్పత్తుల్లో 14.34 శాతం మరింత హానికరమైనవి ఉన్నట్లు గతంలోగుర్తించారు.

**అమెరికాలో ఇలా..** అమెరికా ప్రభుత్వం ఆహార కోడ్ (కచ్చితమైన ప్రమాణాలు),పరిశుభ్రమైన, ప్రమాణాలతో కూడిన ఆహారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రతి రాష్ట్రంలో అక్కడి జనాభా మేరకు కనీసం రెండు నుంచి నాలుగు వరకు అత్యాధునిక ప్రయోగశాలలున్నాయి. హొటళ్లలో కలుషితానికి అక్కడి మేనేజర్లను బాధ్యులుగా చేస్తారు. ప్రమాణాల మేరకు ఆహారం లేకుంటే కఠినంగా శిక్షిస్తారు. తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు మాంసాహారం, శాకాహార నమూనాలను తీసుకుని.. అందులో ఈ-కొలి బ్యాక్టీరియా, పరిమితికి మించిన లవణ లోహాలను పరీక్షిస్తారు.ఆహారాన్ని నిల్వ చేసేందుకు ఉపయోగించే ఐస్‌ను తాగునీటితో తయారు చేయాలి.

## చంద్రబాబు పవన్ భేటీ.. ఉమ్మడి కార్యాచరణ సిద్ధం



**గుంటూరు, మేజర్ న్యూస్:** ఏపీలో టీడీపీ - జనసేన పొత్తు ప్రకటన తర్వాత రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణ దిశగా ముందుకు కదులుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీల నుంచి ఉమ్మడి కమిటీల నియామకం జరుగగా, వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని రెండు పార్టీలు ప్రకటించాయి.అయితే రాజమండ్రిలో మొదటిసారి సమావేశమైన ఉమ్మడి ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో ముందుగా రెండు పార్టీలు క్షేత్ర స్థాయిలో కలవడంపై ఫోకస్ పెట్టాయి.క్షేత్ర స్థాయిలో రెండు పార్టీల కేడర్ మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఉమ్మడి జిల్లాల వారీగా సమన్వయ సమావేశాలు కూడా పూర్తయ్యాయి. అన్ని జిల్లాల్లో టీడీపీ-జనసేన కలిసి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాయి చిన్నచిన్న విభేదాలు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. ఇలా రెండు పార్టీల మధ్య పూర్తి స్థాయిలో అవగాహన వచ్చిన తర్వాత ప్రభుత్వంపై ఆందోళనలకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించాయి. అయితే ఉమ్మడి కార్యాచరణ ఎలా ఉండాలి...?ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే దానిపై చర్చించేందుకు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించాయి. దీనికంటే ముందుగానే ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని కూడా రెండు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. కానీ కొన్ని కారణాల వల్ల రెండు కార్యక్రమాలు వాయిదా పడగా, నవంబర్ 1న విడుదల చేయాలని భావించినా.. ఉమ్మడి మేనిఫెస్టో, నవంబర్ 3వ తేదీన నిర్వహించాలనుకున్న ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం కూడా వాయిదా పడ్డాయి. అయితే చంద్రబాబు జైలు నుంచి బయటకు రావడం, వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. మరోవైపు ఇటలీ నుంచి తిరిగొచ్చిన పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. దీంతో కేవలం పరామర్శ మాత్రమే కాకుండా రాజకీయపరమైన చర్చ కూడా జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీ

**తెనాలి, మేజర్ న్యూస్:** భారత్ వికాస్ పరిషత్ తెనాలి అధ్వర్యంలో జరిగిన క్విజ్ పోటీలో మొదటి బహుమతి పాటిబండ్ల ప్రభాకర్, అజిత ప్రియా కేకేఆర్ గౌతమ్ స్కూల్ వారికి లభించింది. మానవ సౌభ్రాతృత్వం భారత సంస్కృతి సాంప్రదాయం ఆధ్యాత్మిక నైతిక విలవలను జాతీయభావాలను పెంపొందించే లక్ష్యంతో భారత్ వికాస్ పరషత్ 1963లో స్థాపించట జరిగిందని తెనా శాఖ అధ్యక్షులు పి. వేంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొత్తపేటలోని ప్రియదర్శిని విద్యాలయ ప్రాంగణంలో "భారత్ క్ జాన్ " అంశంపై జరిగిన ఈ పోటీలలో కేకేఆర్ గౌతం స్కూలుకుచెందిన పాటిబండ్ల ప్రభాకర్ అజిత ప్రియ విద్యార్థులకు లభించింది.జూనియర్స్ విభాగంలో జడ్పీ స్కూల్ చావలి చెందిన విజయదుర్గ గోపాలం పల్లవిక లభించింది.భైరిశెట్టి మల్లికార్జునరావు రాజశేఖర్ లు కెంద్రకమిటీ నుండి హాజరైనారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త గొడవర్తి హరేరాం చుండూరు శాయి శక్రటరీ యేపూరి హరిపూర్ణ ప్రసాద్ ఆర్థిక కార్యదర్శి పి వి బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

